


నిష్పక్షపాత నిర్భయ నినాదం

22nd ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 20-08-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 132 రూ॥ 6.00


తెలంగాణ రాకముందు 2014 ఎట్లుండె తెలంగాణ





తెలంగాణ వచ్చిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వంలో



ప్రజలకు మెరుగైనా వైద్య సేవలు అందించేందుకు కేసీఆర్ కృషికి ఇలాంటివెన్నో సాక్షాలు










# తెలంగాణలో వైద్య విప్లవానికి

# ఆద్యుడు కేసీఆర్

## పాలకులలో చరకుడు, శుశృతుడు కేసీఆర్



ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive








చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888


- తెలంగాణ రాక ముందు అందిన వైద్యం ఎంత?
- ఇప్పుడు తెలంగాణ వైద్యానికి పెరిగిన ప్రాధాన్యత ఎంత?
- కళ్ళ ముందు కనిపించడం లేదా?
- అబద్దాలు ప్రచారం చేసినంత మాత్రాన నిజం చెరిగిపోతుందా!
- ఉమ్మడి రాష్ట్రం లో తెలంగాణాలో వున్న ప్రభుత్వ వైద్య కళాశాలలు మూడు.
- హైదరాబాద్ లో రెండు, వరంగల్ లో ఒక్కటి!
- ఉస్మానియా, గాంధీ, కాకతీయ..
- ఇప్పుడు అవికాకుండా అదనంగా ముప్పై మూడు.
- మొత్తం ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలన్నీ కలిపి 64.
- ప్రతి నియోజకవర్గం లో 100 పడకల ఆసుపత్రులు.
- ప్రతి మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రులు.
- మేజర్ గ్రామ పంచాయితీలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు.
- ప్రతి గ్రామంలో ఆశా వర్కర్లు.
- ఉమ్మడి జిల్లా కేంద్రాలలో బస్తీ దవాఖానాలు.
- ఒక్క హైదరాబాద్ లోనే 1300 బస్తీ దవాఖానాలు.
- ఇవన్నీ కేసీఆర్ పుణ్యం కాదా.
- తెలంగాణ రాకుంటే ఇవన్నీ సాధ్యమయ్యేవా!
- ఉమ్మడి రాష్ట్రంలో 60ఏళ్లలో పెరిగిన వైద్య సదుపాయాలు ఎంత?
- తెలంగాణ ను మెడికల్ హాబ్ గా మార్చింది కేసీఆర్ కాదా!
- కరోనా సమయం లో పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చి ప్రజలు వైద్యం చేయించుకున్నది నిజం కాదా.
- ఆగమేఘాల మీద గచ్చిబౌలి లో టిమ్స్ పూర్తి చేయలేదా!
- లక్షలాది మంది కరోనా బాధితులను కాపాడలేదా?
- కరోనా సమయంలో ఒక్క కాంగ్రెస్ నాయకుడైనా ప్రజల్లో కనిపించారా?
- పెద్ది సుదర్శన్ రెడ్డి లాగా ప్రాణాలకు తెగించి ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేశారా?
- ప్రజల మధ్యకు వచ్చే దైర్యం చేశారా!



- పదేళ్ల కేసీఆర్ పాలనలో కనిపిస్తున్న ఆసుపత్రులు మన కళ్ళ ముందు లేవా?

| 2014 | | 2023 |
|---|---|---|
| 925 | తలసరి ఆరోగ్య బడ్జెట్(రూ) | 3,532 |
| 17,000 | ఆసుపత్రి పడకలు | 34,000 |
| 1,400 | ఆక్సిజన్ పడకలు | 34,000 |
| 20 | వైద్య కళాశాలలు | 56 |
| 74 | నర్సింగ్ కళాశాలలు | 106 |
| 5 | ప్రభుత్వ వైద్య కళాశాలలు | 26 |
| 5 | ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు | 23 |
| 2,850 | ఎంబీబీఎస్ సీట్లు | 8,515 |
| 1,183 | పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు | 2,890 |
| 79 | సూపర్ స్పెషాలిటీ సీట్లు | 206 |
| 850 | ప్రభుత్వ ఎంబీబీఎస్ సీట్లు | 3,690 |
| 515 | ప్రభుత్వ పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు | 1,310 |
| 72 | ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ సీట్లు | 179 |










- ఈ ఐదు "టిమ్స్" ఆసుపత్రులు "కేసీఆర్" హయాంలోనే పురుడు పోసుకొని 90 శాతం పూర్తి అయినవి కాదా!
- రంగులేసి గొప్పలు చెప్పుకుంటే సరిపోతుందా?












- ప్రభుత్వ పరంగా వైద్యం, మానవత్వ పరంగా "బీఆర్ఎస్" నాయకుల్లా ప్రజల ఆకలి తీర్చిన కాంగ్రెస్ నాయకులున్నారా?


మిగతా 12లో





# నేటిధాత్రి

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక

గురువారం 20-08-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 132 రూ॥ 6.00



# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

- రైలు, రహదారి మౌలిక సదుపాయాలకు పెద్దపీట
- రూ. 13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు ఆమోదం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో రైలు, రహదారి మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేలా మొత్తం రూ. 13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిలో నాలుగు రైల్వే బహుళ మార్గాల ప్రాజెక్టులు కాగా, మరొకటి బిహార్‌లో రహదారి ప్రాజెక్టు. కేంద్ర కేబినెట్ ఆమోదించిన నాలుగు రైల్వే ప్రాజెక్టుల మొత్తం వ్యయం సుమారు రూ. 9,450 కోట్లు. ఇవి నాలుగు రాష్ట్రాల్లో రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు రద్దీని తగ్గించేందుకు ఉద్దేశించినవి. ముఖ్యంగా గూడూరు-గుమ్మిడిపుండి 3, 4వ లైన్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ. 2,229 కోట్లతో గూడూరు-గుమ్మిడిపుండి 3, 4వ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఖరగ్‌పూర్-భద్రక్ 4వ లైన్‌కు రూ. 3,352 కోట్లు, భద్రక్-హరిదాస్‌పూర్ 4వ లైన్‌కు రూ. 1,583 కోట్లు, కటక్-పారాదీప్ 3, 4వ లైన్లకు రూ. 2,286 కోట్లు కేటాయించారు. రైల్వే ప్రాజెక్టులు పూర్తయితే సరుకు రవాణా సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. మొత్తం మీద సుమారు 1.3 కోట్ల టన్నుల అదనపు సరుకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రయాణికుల రైళ్ల రాకపోకలు కూడా మరింత సులభతరం కానున్నాయి. అలాగే బిహార్‌లోని ముజఫర్‌పూర్-సీతామర్హి-సోన్‌బర్సా హైవే నిర్మాణానికి కూడా కేబినెట్ నుంచి ఆమోదం లభించింది. నాలుగు లైన్లతో నిర్మించే ఈ హైవేకు రూ. 3,591 కోట్లు కేటాయించారు. ఈ రహదారి బిహార్ ప్రాంతాలకు మెరుగైన అనుసంధానాన్ని కల్పించడంతో పాటు నేపాల్ సరిహద్దు వైపు రవాణా సౌకర్యాలను బలోపేతం చేయనుంది.

# సినిమా టిక్కెట్లపై ప్రభుత్వం కీలక ఆదేశాలు

- థియేటర్ స్క్రీన్ల ఆధారంగా రేట్లు
- ఐదు షోలకు అనుమతి.. ఆదాయంలో కార్మికులకు వాటా



హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణలో సినిమా టికెట్ రేట్లపై ప్రభుత్వం కీలక జీవో జారీ చేసింది. కొత్తగా స్పెషల్ థియేటర్స్ కేటగిరీని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 7.1 సౌండ్, 2కె/4కె స్క్రీన్లకు స్పెషల్ కేటగిరీ వర్తించనుంది.

ప్రతి థియేటర్‌లో 25 శాతం నాన్-ప్రీమియం సీట్లు ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. ఉదయం 8 నుంచి రాత్రి ఒంటిగంట వరకు 5 షోలకు అనుమతి ఇచ్చింది. చిన్న సినిమాలకు ప్రతి రోజు ఒక షో తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేసింది. రూ. 100 కోట్లు పైబడిన సినిమాలకు ప్రభుత్వం సూపర్ హై బడ్జెట్ హోదా కల్పించింది. తొలి 10 రోజులు టికెట్ ధరలు పెంచుకునే అవకాశం కల్పించింది. టికెట్ ధరల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత శాతాన్ని కార్మికుల సంక్షేమ నిధికి విరాళంగా ఇవ్వాలని షరతు పెట్టింది. కార్మికుల సంక్షేమ నిధికి రూ. కోటి వరకు విరాళం తప్పనిసరి చేసింది.

# టేబుల్‌పై డీఎంకే అవినీతి ఫైల్స్

- వాటిని అప్పుడే తెరిచేలా చేయకండి
- తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ సంచలన వ్యాఖ్యలు



చెన్నై, నేటిధాత్రి:

ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు. తనను బలవంతం చేసి.. వాటిని ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్ ఇచ్చారు. డీఎంకే ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై బుధవారం తమిళనాడు అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ సందర్భంగా అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి విజయ్ డీఎంకే పార్టీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రజలకు ఎప్పుడు.. ఏం చెప్పాలో నాకు తెలుసు. అందుకే ప్రజలు మాపై నమ్మకంతో ఈ స్థానంలో కూర్చోబెట్టారు. ఉప ఎన్నికల సమయంలో నేను మాట్లాడతాను. ప్రజలకు కొంత మంచి జరగనివ్వండి' అని అన్నారు.

# ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందాలి




- బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లగలగాలి
- వారి ఆదాయం పెంచడంలో భాగస్వామ్యం కావాలి
- బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి సూచన


హైదరాబాద్, నేటిధాత్రి: :

అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. రుణాలు ఇవ్వడమే కాకుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో ఈ మేరకు కీలక సూచనలు చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ. 52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు. రుణం చెల్లించలేని రైతుల ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించి, సమస్యలకు పరిష్కారాలు చూపాలని బ్యాంకర్లకు సూచించారు. ఎంఎస్ఎంఈలకు రుణం మంజూరు చేయడమే కాకుండా సకాలంలో నిధులు అందించడం ముఖ్యమని అన్నారు. ఎంఎస్ఎంఈల కింద రూ. 4,463 కోట్ల విలువైన 16,265 ప్రతిపాదనలు ఆమోదించినట్లు వెల్లడించారు. రుణాల కోసం వ్యాపారులను పూచీకత్తు నిబంధనలతో ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. క్యూర్, ప్యూర్, రేర్‌కు అనుగుణంగా ప్రత్యేక బ్యాంకింగ్ వ్యూహాలను రూపొందించాలని భట్టి విక్రమార్క సూచించారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా 'బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్' సిద్ధం చేయాలని అన్నారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. జనధన్ ఖాతాల్లో 19.13 లక్షల ఖాతాలు జీరో బ్యాలెన్స్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికీ బ్యాంకింగ్ సేవలు అందేలా బిజినెస్ కరస్పాండెంట్లను మరింత క్రియాశీలం చేయాలని ఆదేశించారు.

# టిమ్స్ సందర్శనకు బీఆర్ఎస్ పిలుపు

## హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ హౌస్ అరెస్ట్





హైదరాబాద్, నేటిధాత్రి:

సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రి సందర్శనకు బీఆర్ఎస్ పిలుపునివ్వడంతో మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కోకాపేట్‌లోని హరీశ్ రావు నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు హరీశ్ రావు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను చేరువ చేయాలని కేసీఆర్ ప్రభుత్వం టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. 2022 ఏప్రిల్ 26న సనత్‌నగర్, అల్వాల్, ఎల్‌బీనగర్‌లో మూడు సూపర్ స్పెషాలిటీ దవాఖానల నిర్మాణ పనులకు కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఏడాది కాలంలోనే నిర్మాణ పనులు 60 శాతానికిపైగా పూర్తయ్యాయి. గత సంవత్సరమే మూడు ఆస్పత్రులు అందుబాటులోకి రావాల్సి ఉండగా, ప్రస్తుతం సనత్‌నగర్ టిమ్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ఆస్పత్రిని ప్రారంభించారు.

ఈ నేపథ్యంలో టిమ్స్ ఆస్పత్రిని సందర్శించి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించుకున్నామని హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆస్పత్రి ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తమను హౌస్ అరెస్ట్‌లు, అక్రమ నిర్బంధాలకు గురిచేస్తున్నారని తలసాని ఆరోపించారు. సనత్‌నగర్, అమీర్‌పేట డివిజన్లకు చెందిన ముఖ్య నాయకులను ఎందుకు హౌస్ అరెస్ట్ చేశారని ప్రశ్నించారు.

# పరకాలలో 'పచ్చ కాంగ్రెస్' నడుస్తోంది!



- కొండ మురళికి ఎమ్మెల్సీ హామీ ఏమైంది?
- రేవంత్‌రెడ్డిని నిలదీసిన సుస్మిత
- "మాట ఇచ్చి తప్పడం సరికాదు.. కౌంటర్ ఇస్తే అన్నీ బయటపెడతా"
- పరకాల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తా.. గెలిచి 20 ఏళ్లు కొనసాగుతా

వరంగల్/పరకాల, నేటిధాత్రి:

మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మిత చేసిన ఘాటు వ్యాఖ్యలు పరకాల కాంగ్రెస్‌లో కలకలం రేపాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఉద్దేశించి ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు.

పీసీసీ అధ్యక్ష పదవికి రేవంత్‌రెడ్డిని ప్రతిపాదించింది కొండా సురేఖేనని గుర్తుచేశారు. ఒక బీసీ బిడ్డకు ఎమ్మెల్సీ పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నిస్తూ, ఈ విషయంపై మైసమ్మ వద్ద ప్రమాణం చేయాలని సవాల్ చేశారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్‌రెడ్డికి కళ్లునెత్తికెక్కాయా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కొండా దంపతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు.

వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి తానే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని సుస్మిత ప్రకటించారు. పరకాల ప్రజల మద్దతు తనకుందని, ఎమ్మెల్యేగా గెలిచి మరో 20 ఏళ్లపాటు కొనసాగుతానని ధీమా వ్యక్తం చేశారు. పరకాలలో ప్రస్తుతం ఎన్నికలు జరిగితే ఎవరు గెలుస్తారో ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్‌లో అచ్చ కాంగ్రెస్ కంటే 'పచ్చ కాంగ్రెస్' ఎక్కువగా నడుస్తోందని ఆరోపించారు. అర్హతల ఆధారంగా కాకుండా ఇతర కారణాలతో పదవులు, టికెట్లు ఇస్తున్నారని విమర్శించారు. తన వ్యాఖ్యలకు ఎవరైనా కౌంటర్ ఇస్తే పరకాల ప్రెస్‌క్లబ్‌లో కూర్చొని ఆధారాలతో అన్ని విషయాలు బయటపెడతానని హెచ్చరించారు. సుస్మిత వ్యాఖ్యలతో పరకాల కాంగ్రెస్‌లో అంతర్గత రాజకీయాలు మరోసారి హాట్‌టాపిక్‌గా మారాయి.

# పట్టుబడ్డ అవినీతి తిమింగలం!

## రూ. 20 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అధికారిణి

హైదరాబాద్, నేటిధాత్రి:

భవన నిర్మాణ అనుమతి ఫైల్‌ను ప్రాసెస్ చేసి బిల్డింగ్ పర్మిట్ ఆర్డర్, వర్క్ కమెన్స్‌మెంట్ లెటర్ జారీ చేసేందుకు రూ. 20 వేల లంచం డిమాండ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారిణిని ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

చార్మినార్ జోన్ పరిధిలోని సంతోష్‌నగర్ సర్కిల్-25 అధికారిణి సీహెచ్ ప్రభావతిని ఏసీబీ సిటీ రేంజ్-1 అధికారులు అదుపులోకి తీసుకున్నారు. భవన నిర్మాణ అనుమతి కోసం ఓ వ్యక్తి దరఖాస్తు చేసుకోగా, ఫైల్‌ను ప్రాసెస్ చేసి అనుమతి ఉత్తర్వులతో పాటు పని ప్రారంభ లెటర్ జారీ చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభావతి రూ. 20 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.



లంచం డిమాండ్ విషయాన్ని బాధితుడు ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతో పక్కా ప్రణాళికతో ఏసీబీ అధికారులు వల పన్నారు. అధికారిణి లంచం తీసుకుంటున్న సమయంలో అధికారులు ఆకస్మికంగా దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

భవన నిర్మాణ అనుమతుల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీబీ అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు డిమాండ్ చేసే అధికారులపై నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అవినీతికి పాల్పడే అధికారులు, సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కేసులో పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగుతోంది.



# 22 ఏ సమస్యకు ఫాస్ట్‌ట్రాక్ పరిష్కారం

- ప్రతి కేసును వేగంగా పరిష్కరించాలి
- పరిస్థితిని పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి.. అధికారులకు టెలికాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం

హైదరాబాద్, నేటిధాత్రి:

నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న గందరగోళానికి త్వరితగతిన తెరదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ విధానంలో చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 22/ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతోనే రిజిస్ట్రేషన్ దరఖాస్తులను తిరస్కరించవద్దని, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి అర్హులకు ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి 22/ఏ అంశంపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో సంప్రదింపులు జరిపారు. 22/ఏ జాబితాలో భూమి ఎందుకు చేరింది? రికార్డులు ఏమి చెబుతున్నాయి? ప్రస్తుత పరిస్థితి ఏమిటి? హక్కుదారుడి వద్ద ఉన్న పత్రాలు, గత రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ రికార్డుల్లోని వివరాలను పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేని వాటికి కారణాలను దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని, నిబంధనల ప్రకారం ముందుగా చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజును తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 22/ఏ భూముల విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు, ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడుతూ ప్రభుత్వ భూములను పరిరక్షించి, ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యం.. కుట్రలను తిప్పికొడతాం

## గ్రామాల అభివృద్ధికి పెద్దపీట.. ఎస్ఐఆర్‌పై మంత్రి పొంగులేటి ఫైర్




ఖమ్మం, నేటిధాత్రి:

గ్రామీణ ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా కూసుమంచి మండలంలో 12 మంది దివ్యాంగులకు వందశాతం సబ్సిడీపై మూడు చక్రాల మోటార్ వాహనాలను పంపిణీ చేశారు. పల్లెగూడెంలో రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

పల్లెగూడెంలో రూ. 61.76 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ, అసైన్డ్ భూములను ఆక్రమణల నుంచి స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రూ. 12 లక్షలతో అంగన్‌వాడీ భవనాన్ని మంజూరు చేశారు. అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అనంతరం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన పీఏసీ సమావేశంలో పాల్గొన్న మంత్రి, ఎస్ఐఆర్ ప్రక్రియపై కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకు ఎస్ఐఆర్ పేరుతో భారీగా ఓట్ల తొలగింపునకు కుట్ర జరుగుతోందన్నారు. దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. కుట్రలను తిప్పికొట్టేందుకు రాబోయే 4-5 రోజుల్లో బూత్ స్థాయి కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు పొంగులేటి తెలిపారు.

# దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

## 12 మందికి వందశాతం సబ్సిడీపై మోటార్ సైకిళ్లు




ఖమ్మం, నేటిధాత్రి:

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో 12 మంది అర్హులైన లబ్ధిదారులకు వందశాతం సబ్సిడీపై మూడు చక్రాల మోటార్ సైకిళ్లను పంపిణీ చేశారు. దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని హామీ ఇచ్చారు.



# నేటిధాత్రి
22nd ANNIVERSARY
తెలుగు వార్తా పత్రిక



గురువారం 20-08-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 132 రూ॥ 6.00


# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌ల చుట్టూ

# తెలంగాణ రాజకీయం







చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- వీటి అమలుకోసం బీఆర్ ఎస్ ఆందోళన
- హైకోర్టు స్టేపై ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ ఎందుకు దాఖలు చేయలేదు: కేటీఆర్
- ఏదోవిధంగా ఈ పథకాలకు మంగళం పాడటమే ప్రభుత్వ ఉద్దేశం: బీఆర్ ఎస్
- పథకాన్ని రద్దు చేయబోమంటున్న కాంగ్రెస్
- ఆర్థిక భారంగా మారిన తులం బంగారం
- భారం తగ్గించుకోవడానికి ప్రభుత్వ యత్నాలు
- ద్విముఖ వ్యూహం అనుసరిస్తున్న బీజేపీ
- సెప్టెంబర్ అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెట్టే అవకాశం
- చట్టం చేయకపోవడం బీఆర్ ఎస్ తప్పు: కాంగ్రెస్ ఎదురుదాడి
- అసెంబ్లీలో ప్రవేశపెడితే ఆమోదం ఖాయం
- సంక్షేమం ప్రభుత్వ భిక్ష కాదు, పేదవాడి హక్కుగా వుండాలి

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలు నిలిచిపోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ ఎస్) రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చిం ది. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై తెలంగాణ హైకోర్టు తాత్కాలిక స్టే విధించింది. ఈ కేసులో కోర్టు నాలుగు సార్లు గడువు పొడిగించినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడంలో విఫలమైందని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ స్టే వచ్చిందని ఆయన మండిపడ్డారు. కోర్టు తీర్పును సాకుగా చూపి, పేద మహిళలకు ఎంతో ఆసరాగా నిలిచే ఈ పథకాలను పూర్తిగా రద్దు చేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని బీఆర్ ఎస్ ఆరోపిస్తోంది. ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మి ఆర్థిక సా యంతో పాటు తులం (10 గ్రాములు) బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఇప్పుడుఆ హామీ నుంచి తప్పించుకోవడానికే పథకాన్ని అటకెక్కించాలని చూస్తోందని కేటీఆర్ విమర్శిం చారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వేలాది మంది పేద కుటుంబాలు చెక్కుల కోసం నెలల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా నిధులు విడుదల చేయడం లేదని బీఆర్ ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పెండింగ్ అప్లికేషన్లను వెంటనే క్లియర్ చేయాలనిడిమాండ్ చేశారు.తెలంగాణలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలు, మండల ప్రధాన కార్యాలయాలవద్ద బీఆర్ ఎస్ శ్రేణులు ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేపట్టాయి. హైదరాబాద్ ట్యాంక్ బండ్‌వద్ద బీఆర్ ఎస్ మహిళా విభాగం వినూత్నంగా నిరసన తెలిపింది. 'అహ నా పెళ్లంట' సినిమా లోని కోడి సీన్ ఫొటోలను ప్రదర్శిస్తూ, కాంగ్రెస్ ఇచ్చిన తులం బంగారం హామీని ఎద్దేవా చేశా రు. ప్రతి గ్రామంలో, వార్డులో కాంగ్రెస్ నాయకులను కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ నిధులపై నిలదీయాలని క్యాడర్‌కు పిలుపునిచ్చారు.

## కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయని ప్రభుత్వం

తెలంగాణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుపై హైకోర్టు మధ్యంతర స్టే విధించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడమే ప్రధాన కారణం. ఈ విషయంలో ప్రభుత్వం వెనుకంజ వేయడం లేదా ఆలస్యం చేయడం వెనుక ఉన్న కారణాలపై రాజకీయ వర్గాల్లో, లీగల్ సర్కిల్స్‌లో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పథకాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఎనిమిది ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా ప్రవేశపె ట్టింది తప్ప, అసెంబ్లీలో ఎలాంటి ప్రత్యేక చట్టం లేదా తీర్మానం చేయలేదు. బడ్జెట్ నిధుల వినియోగానికి సంబంధించి రాజ్యాంగ నిబంధనలు (202, 204, 266 అధికరణలు) ఉల్లంఘించారంటూ అడ్వకేట్ విజయ్ గోపాల్ హైకోర్టులో పిల్ వేశారు. ఈ సాంకేతిక మరియు న్యాయపరమైన చిక్కులకు బలమైన సమాధానం సిద్ధం చేసుకోవడానికి ప్రభుత్వ న్యాయవాదులకు మరింత సమయం పట్టి ఉ ండవచ్చని భావిస్తున్నారు.




## బీఆర్ఎస్ ఆరోపణలు

ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ, ముఖ్యంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ ఆలస్యం వెనుక కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టమైన వ్యూహం ఉందని ఆరోపిస్తున్నారు. ఎన్నికల హామీ ప్రకారం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ?1,00,116 తో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది. ఇప్పుడు ఆ అదనపు భారాన్ని భరించలేక, కోర్టు స్టేను సాకుగా చూపి పథకాన్ని అటకెక్కించేందుకే ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కౌంటర్ దాఖలు చేయకుండా కాలయాపన చేసిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాల ప్రాధాన్యతను తగ్గించడానికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ వంటి నేతలు ఆరోపించారు. తెలంగాణలో ఇప్పటికే అమలవుతున్న ఉచిత బస్సు ప్రయాణం,మహాలక్ష్మి వంటి పథకాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ఒత్తిడి ఉందని, ఈ ఉచిత పథకాల భారంపై హైకోర్టు కూడా గతంలో ఆందోళన వ్యక్తం చేసిందని నివేదికలు చెప్తున్నాయి. నిధుల కొరత వల్ల కూడా చెల్లింపుల ప్రక్రియను తాత్కాలికంగా ఆపడానికి ఈ కోర్టు స్టే ఒక కారణంగామారి ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. కోర్టులో ప్రభుత్వ కౌంటర్ దాఖలు చేయడానికి మరింత సమయం కోరడంతో, జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ ధర్మాసనం ఈ పథకాల కింద లబ్ధిదారులకు నిధుల పంపిణీని నిలిపివేయాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను సెప్టెంబర్ 9, 2026కు వాయిదా వేసింది. ప్రభుత్వం వచ్చే విచారణ లోపు బలమైన కౌంటర్ దాఖలు చేసి పథకాలను కాపాడుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది.




కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు స్టే మరియు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై భారతీయ జనతా పార్టీ తనదైన శైలిలో స్పందించింది. ఈ విషయంలో బీజేపీ అటు కాంగ్రెస్ ప్ర భుత్వంపై, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై ద్వంద్వ వ్యూహంతో విమర్శలు గుప్పిస్తోంది. కోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీజేపీనేతలు ఆరోపించారు. ప్రభుత్వ లీగల్ టీమ్ నిర్లక్ష్యం వల్లే పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇచ్చే సాయ నిలిచిపోయిందని మండిపడ్డారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన "తులం బంగారం" హా మీని నెరవేర్చలేక, ఆర్థిక భారం తట్టుకోలేకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టు స్టే వెనుక దాక్కుంటోందని బీజేపీ విమర్శించింది. పథకాలను కొనసాగించే ఉద్దేశం కాంగ్రెస్‌కు లేదని ఆరోపించింది. బీజేపీ ఎప్పటి నుంచో కళ్యాణ లక్ష్మిని స్వాగతిస్తున్నప్పటికీ, షాదీ ముబారక్ పథకాన్ని మత ప్రాతిపదికన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రవేశపెట్టారని విమర్శిస్తోంది. సంక్షేమ పథకాలు కుల, మతాలకు అతీతంగా పేదలందరికీ సమానంగా అందాలని, కేవలం ఒక వర్గాన్ని ప్రసన్నం చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వడాన్ని బీజేపీ తప్పుబడుతోం ది. గతంలో షాదీ ముబారక్ పథ కం కింద నకిలీ వివాహ ధృవీకరణ పత్రాలు, తప్పుడు పత్రాలతో కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం అయ్యాయని, దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని బీజేపీ డి మాండ్ చేస్తోంది. గత పదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకానికి అసెంబ్లీలో చట్టబద్ధమైన పీఠం ఎందుకు కల్పించలేదని బీజేపీ ప్రశ్నించింది. కేవలం జీవోల ద్వారా తాత్కాలికంగా నడపడం వల్లే నేడు కోర్టులో ఈ పరిస్థితి వచ్చిందని, దీనికి బీఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని పేర్కొంది.బీఆర్ఎస్ నేడు చేస్తున్న ఆందోళనలు కేవలం రాజకీయ ఉనికి కోసమేనని, నిజంగా పేదలపై ప్రేమతో కాదని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. పేద కుటుంబాల్లో పెళ్లిళ్లకు ఇబ్బంది కలగకుండా, ప్రభుత్వం తక్షణమే కోర్టులో బలమైన కౌంటర్ దాఖలు చేసి కళ్యాణ లక్ష్మి నిధుల ను విడుదల చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అదే సమయంలో, ఈ పథకాల అమలులో జరుగుతున్న అక్రమాలను అరికట్టి పారదర్శకత తీసుకురావాలని కోరుతోంది.




## కాంగ్రెస్ స్పందన

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు స్టే మరియు ప్రతిపక్షాల ఆరోపణలపై కాం గ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర మంత్రులు అధికారికంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సం క్షేమ పథకాలను రద్దు చేయబోదని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను మరింత పారదర్శకంగా కొనసాగిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రులు స్పష్టం చేశారు. అర్హులైన ఏ ఒక్క పేద కుటుంబానికి కూడా అన్యాయం జరగనివ్వమని, కోర్టు చిక్కులను వీలైనంత త్వర గా పరిష్కరించి నిధుల పంపిణీని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడంలో నిర్లక్ష్యం వహించలేదని ప్రభుత్వ న్యాయవాదులు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన సాంకేతిక లోపాలు, రాజ్యాంగపరమైన నిబంధనల ఉల్లంఘనలపై హైకోర్టు లేవనెత్తిన ప్రశ్నలకు సరైన లీగల్ డిఫెన్స్ సిద్ధం చేయడం వల్లే సమయం పట్టిందని వివరించారు. ప్రతిపక్షాలు చెప్తున్నట్టుగా ఇది ఉద్దేశపూర్వక ఆలస్యం కాదని, తదుపరి విచారణ నాటికి అన్ని అభ్యంతరాలకు సమాధానాలతో కూడిన సమగ్ర నివేదికను న్యాయస్థానానికి సమర్పిస్తామని మంత్రులు పేర్కొన్నారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాలకు అసెంబ్లీలో ఎందుకు చట్టబద్ధత కల్పించలేదని మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర నేతలు ప్రశ్నించారు. కేవలం తాత్కాలిక జీవోలతో కాలక్షేపం చేసి, పథకాలను న్యాయపరమైన వివాదాల్లోకి నెట్టింది కేసీఆర్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు నిధులు సకాలంలో ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయడం కేవలం రాజకీయ ఉనికి కోసమేనని కాంగ్రెస్ నేతలు విమర్శించారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, దీని నుంచి తప్పుకునే ప్రసక్తే లేదని మంత్రులు పునరుద్ఘాటించారు. అయితే, ప్రస్తుతం కోర్టు స్టే ఉన్నందున ఈ ప్రక్రియ తాత్కాలికంగా ఆగిందని, స్టే తొలగిపోగానే విధివిధానాలు ఖరారు చేస్తామని తెలిపారు.

## చట్టబద్ధత కల్పిస్తారా?

రాబోయే సెప్టెంబర్ అసెంబ్లీ సమావేశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు చట్టబద్ధత కల్పించే అవకాశాలపై రాజకీయ మరియు న్యాయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. అయితే గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ నిధుల దారిమళ్లింపుపై వివాదాలు వచ్చినప్పుడు, చట్టబద్ధత కల్పించడం ద్వారానే ఆ నిధులకు గ్యారెంటీ దొరికింది. అదే వ్యూహాన్ని ఇప్పుడు కళ్యాణ లక్ష్మికి కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం భావిస్తోంది. సెప్టెంబర్ లో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని, బీఆర్ఎస్ నేతలు హాజరుకావాలని ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి ఇప్పటికే సవాల్ విసిరారు. సెప్టెంబర్ 9న హైకోర్టులో ఈ కేసు తదుపరి విచారణ ఉంది. కోర్టు విచారణకు ముందే లేదా అదే సమయంలో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడం ద్వారా తాము సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని కాంగ్రెస్ కోర్టుకు మరియు ప్రజలకు నిరూపించుకోవచ్చు.అసెంబ్లీలో ఈ బిల్లును ప్రవేశపెడితే, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు దీనిని వ్యతిరేకించలేవు. పైగా "పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చేయలేని పనిని తాము చేసి చూపాం" అని కాంగ్రెస్ క్రెడిట్ క్లెయిమ్ చేసుకోవడానికి ఇది అద్భుతమైన అవకాశం. కానీ చట్టబద్ధత కల్పించడం అనుకున్నంత సులభం కాకపోవచ్చు. బిల్లు రూపకల్పనలో ప్రభుత్వం కొన్ని కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. బిల్లులోనే తులం బంగారం హామీని కూడా చేర్చాలా? లేదా అనేది పెద్ద ప్రశ్న. ఆర్థిక భారాన్ని అంచనా వేస్తూ చట్టంలో నిబంధనలు పొందుపరచాల్సి ఉంటుంది.నకిలీ సర్టిఫికెట్లతో నిధుల దుర్వినియోగం జరుగుతోందనే ఆరోపణలు (ముఖ్యంగా షాదీ ముబారక్‌లో)ఉ న్నందున, లబ్ధిదారుల ఎంపికకు కఠినమైన నిబంధనలను చట్టంలో చేర్చే అవకాశం ఉంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాలను నిర్లక్ష్యం చేస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయి. కాబట్టి, సెప్టెంబర్ అసెంబ్లీ సమావేశాలలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ప్రవేశపెట్టే అవకాశాలు 90% పైగా ఉన్నాయని భావించవచ్చు.

## తులం బంగారంతో పెరగనున్న అదనపు భారం


సాధారణంగా తెలంగాణ వార్షిక బడ్జెట్‌లో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కోసం ప్రతి ఏటా సుమారు రూ.2,000 కోట్ల నుంచి రూ.2,250 కోట్లు కేటాయిస్తున్నారు. ప్రతి సంవత్సరం సగటున 2 లక్షల నుంచి 2.25 లక్షల మంది పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందుతోంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఒక్కో లబ్ధిదారునికి రూ.1,00,116 ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో రూ.1.00,116 తో పాటు తులం (10 గ్రాములు) బంగారం ఇస్తామని ప్రకటించింది. ఈ హామీని చట్టంలో చేరిస్తే బడ్జెట్ అంచనాలు పూర్తిగా మారిపోతాయి.ప్రస్తుతం తులం బంగారం ధర సుమారు రూ. 70,000 నుంచి రూ. 75,000 మధ్య పలుకుతోంది.గతంలో ఉన్న రూ.1,00,116 కి అదనంగా ?75,000 బంగారం ధర కలిపితే, ఇప్పుడు ఒక్కో పెళ్లికి ప్రభుత్వం సుమారు రూ.1,75,000 పైగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఒక్కొక్కరిపై దాదాపు 75% భారం పెరుగుతుంది. ఈ లెక్కన ఏడాదికి 2 లక్షల మంది లబ్ధిదారులను పరిగణనలోకి తీసుకుంటే, బడ్జెట్ కేటాయింపులు రూ.2,250 కోట్ల నుంచి ఏకంగా రూ.3,500 కోట్ల నుంచి రూ.3,800 కోట్లకు పెరిగే అవకాశం ఉంది. అంటే ప్రభుత్వం పై ప్రతి ఏటా దాదాపు రూ.1,500 కోట్ల అదనపు భారం పడుతుంది.ఇంత భారీ ఆర్థిక భారాన్ని తట్టుకోవడానికి ప్రభుత్వం బిల్లులో కొన్ని లీగల్ మరియు సాంకేతికంగా వడకట్టే విధానాలను ప్రవేశ పెట్టే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. వార్షిక ఆదాయ పరిమితిని తగ్గించడం లేదా ఆధార్-రేషన్ కార్డ్ లింకేజీ ద్వారా నకిలీ లబ్ధిదారులను ఏరివేయడం. దీనివల్ల లబ్ధిదారుల సంఖ్య తగ్గి, బడ్జెట్ భారం కొంతవరకు నియంత్రణలోకి వస్తుంది. బంగారం నేరుగా ఇవ్వ కుండా, దానికి సమానమైన నగదును బాండ్ల రూపంలో లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో ఇచ్చేలా విధివిధానాలు మార్చవచ్చు.

"ఏదేమైనా, ఒక పథకానికి చట్టబద్ధత కల్పించడం అనేది కేవలం కోర్టుల నుంచి రక్షణ పొందడానికే కాదు, ప్రజాస్వామ్యంలో పేద ప్రజల హక్కులను శాశ్వతం చేయడానికి ఉపయోగపడాలి. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే అసెంబ్లీలో బిల్లు తెచ్చి తన చిత్తశుద్ధిని నిరూపించుకుంటుందా, లేక కేవలం ఆర్థిక భారాల నెపంతో కాలయాపన చేస్తుందా అనేది తేలాల్సి ఉంది. రాజకీయ చదరంగంలో ఏ పార్టీ గెలిచినా, ఓడినా... చివరకు నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు అందే సాయం మాత్రం ఆగకూడదనేదే క్షేత్రస్థాయి వాస్తవం. సెప్టెంబర్ సభలే దీనికి దిక్సూచి!"


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి
TQRCG



నేటిధాత్రి ®
22ND ANNIVERSARY
తెలుగు వార్త పత్రిక



గురువారం 20-08-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 132 రూ॥ 6.00

# Telangana Politics Center on Kalyana Lakshmi and Shaadi Mubarak Schemes







ఛీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- BRS protests for the implementation of these schemes
- KTR questions why the government failed to file a counter-affidavit regarding the High Court stay
- BRS alleges the government intends to scrap these schemes one way or another
- Congress maintains it will not cancel the scheme
- Provision of 'tulam' gold has become a financial burden
- Government attempts to reduce the financial load
- BJP adopts a two-pronged strategy
- Possibility of introducing a bill during the September Assembly session
- Congress counters, blaming BRS for failing to enact a law
- Approval certain if introduced in the Assembly
- **Welfare should be a poor person's right, not government charity**

**Hyderabad, NetiDhathri:** The political situation has intensified as the Bharat Rashtra Samithi (BRS) calls for state-wide protests against the Congress government over the stalled implementation of the Kalyana Lakshmi and Shaadi Mubarak schemes. It is well known that the Telangana High Court has issued an interim stay on these schemes. BRS Working President KTR alleged that despite the court extending the deadline four times in this case, the Congress government failed to file a counter-affidavit. He lashed out, stating that this stay order was a result of the government's negligence. The BRS alleges that the government is conspiring to completely scrap these schemes—which provide immense support to poor women—by using the court's verdict as a pretext. KTR criticized the Congress for attempting to shelve the scheme to evade the promise made during the elections to provide a tulam (10 grams) of gold in addition to the Kalyana Lakshmi financial assistance. BRS leader R.S. Praveen Kumar alleged that funds are not being released, even though thousands of poor families who have already applied have been making rounds of government offices for months awaiting their cheques. He demanded the immediate clearance of pending applications. BRS cadres staged dharnas and protest demonstrations at all constituency headquarters and mandal offices across Telangana. The BRS women's wing held a unique protest at Hyderabad's Tank Bund; displaying images from the famous 'chicken scene' in the movie Aha Naa Pellanta, they mocked the Congress party's unfulfilled promise of providing a tulam of gold. The leadership called upon the cadre to confront Congress leaders in every village and ward regarding the Kalyana Lakshmi and Shaadi Mubarak funds. Government Fails to File Counter-Affidavit.

The primary reason for the High Court granting an interim stay on the implementation of the 'Kalyana Lakshmi' and 'Shaadi Mubarak' schemes in Telangana is the Congress government's failure to file a counter-affidavit on time. Political and legal circles hold differing opinions regarding the reasons behind the government's hesitation or delay in this matter. The previous BRS government had introduced these schemes solely through eight Government Orders (GOs) rather than enacting specific legislation or passing a resolution in the Assembly. Advocate Vijay Gopal had filed a Public Interest Litigation (PIL) in the High Court, alleging violations of constitutional provisions (Articles 202, 204, and 266) concerning the utilization of budget funds. It is speculated that government counsel may have required more time to prepare a robust response to these technical and legal complexities.




## BRS Allegations

The opposition BRS party—specifically Working President KTR—alleges that the Congress government has a deliberate strategy behind this delay. Congress had promised—as part of its election manifesto—to provide beneficiaries of the 'Kalyana Lakshmi' scheme with ¹ 1,00,116 in cash along with one tula of gold. BRS alleges that, unable to bear this additional financial burden, the government intentionally delayed filing the counter-affidavit to use the court stay as a pretext to shelve the scheme. Leaders like former Minister Satyavathi Rathod have alleged that the Revanth Reddy government acted negligently with the specific intent of undermining the significance of these prestigious welfare schemes introduced by former CM KCR. Reports indicate that the state's financial position is under severe strain due to schemes like free bus travel and 'Mahalakshmi' currently being implemented in Telangana, and that the High Court had previously expressed concern regarding the financial burden of such freebie schemes. Analysts believe that the court's stay—which led to a temporary halt in the payment process—may have been partly prompted by this lack of funds. After the government requested more time to file its counter-affidavit, the bench led by Justice N.V. Shravan Kumar ordered a halt to the disbursement of funds to beneficiaries under these schemes and adjourned the next hearing to September 9, 2026. The BRS is demanding that the government file a robust counter-affidavit before the next hearing and safeguard these schemes.




## BJP's Dual Response

The Bharatiya Janata Party (BJP) has responded in its characteristic style to the High Court's stay on the 'Kalyana Lakshmi' and 'Shaadi Mubarak' schemes and the Congress government's stance on the matter. The BJP is employing a dual strategy, criticizing both the Congress government and the opposition BRS party regarding this issue. BJP leaders alleged that the Congress government failed miserably to file a counter-affidavit in court. They expressed anger, stating that the financial assistance intended for the weddings of daughters from poor families has been halted due to the negligence of the government's legal team. The BJP criticized the Revanth Reddy government for hiding behind the court stay, alleging that it is unable to fulfill the "tulam of gold" promise made during the elections and cannot bear the associated financial burden. It further alleged that the Congress has no intention of continuing these schemes. While the BJP has long welcomed the 'Kalyana Lakshmi' scheme, it criticizes the 'Shaadi Mubarak' scheme, arguing that it was introduced based on religious grounds for the sake of vote-bank politics. The BJP maintains that welfare schemes should reach all the poor equally, irrespective of caste or religion, and objects to prioritizing specific sections merely to appease them. The party is also demanding a comprehensive inquiry by the Congress government into the past misuse of funds—amounting to crores of rupees—linked to the 'Shaadi Mubarak' scheme through fake marriage certificates and fraudulent documentation. The BJP questioned why the KCR government failed to provide a statutory basis for this scheme in the Assembly during its ten-year tenure. The party stated that the current legal predicament arose precisely because the scheme was run merely through Government Orders (GOs) on a temporary basis, and asserted that the BRS must bear responsibility for this. BJP leaders criticized the protests currently being staged by the BRS, alleging they are driven by a desire for political survival rather than genuine concern for the poor. The BJP demanded that the government immediately file a strong counter-affidavit in court and release the 'Kalyana Lakshmi' funds to ensure that weddings in poor families are not disrupted. Simultaneously, the party called for curbing irregularities and ensuring transparency in the implementation of these schemes.




## Congress Response

The Congress government and state ministers officially responded to the High Court's stay order and the allegations raised by the opposition regarding the 'Kalyana Lakshmi' and 'Shaadi Mubarak' schemes. Chief Minister A. Revanth Reddy and the ministers clarified that the Congress government would not scrap welfare schemes for the poor and pledged to continue the 'Kalyana Lakshmi' and 'Shaadi Mubarak' schemes with greater transparency. They assured that no eligible poor family would face injustice and promised to resolve the legal hurdles as quickly as possible to resume the disbursement of funds. Government lawyers stated that there had been no negligence in filing the counter-affidavit. They explained that the delay was due to the time required to prepare a proper legal defense addressing the High Court's queries regarding technical flaws and violations of constitutional provisions committed by the previous government. The ministers stated that this was not a deliberate delay—as alleged by the opposition—and assured that a comprehensive report addressing all objections would be submitted to the court by the next hearing. Minister Ponnam Prabhakar and other leaders questioned why the BRS government had failed to provide statutory backing for these schemes in the Assembly during its ten-year tenure. They criticized the KCR government for merely stalling with temporary Government Orders (GOs) and pushing the schemes into legal disputes. Congress leaders remarked that BRS leaders—who had kept funds pending and failed to release them on time while in power—were now staging protests on the streets solely to maintain their political relevance. The ministers reiterated that the government is formulating plans to provide one tulam of gold in addition to financial assistance to 'Kalyana Lakshmi' beneficiaries, in accordance with election manifesto promises, and emphasized that there is no question of backing out of this commitment. However, they noted that the process is currently on hold due to a court stay and stated that the modalities would be finalized once the stay is lifted.

## Will Legal Status Be Granted?


There is interesting discussion within political and legal circles regarding the possibility of the Congress government granting statutory status to the 'Kalyana Lakshmi' and 'Shaadi Mubarak' schemes during the upcoming Assembly session in September. Notably, in the past—when controversies arose over the diversion of SC/ST funds in the erstwhile Andhra Pradesh—granting statutory status had provided a guarantee for those funds. The government is now considering applying the same strategy to the Kalyana Lakshmi scheme. Chief Minister Revanth Reddy has already challenged BRS leaders to attend the Assembly session scheduled for September. The next hearing for this case in the High Court is set for September 9. By introducing the bill in the Assembly either before or during the court proceedings, the Congress party could demonstrate to both the court and the public its commitment to social welfare. If the bill is introduced, the opposition parties—BRS and BJP—would be unable to oppose it. Moreover, this presents an excellent opportunity for Congress to claim credit by asserting, "We have accomplished what the BRS failed to do during its ten-year tenure." However, granting statutory status may not be as simple as anticipated; the government must consider several key factors while drafting the bill. A major question remains: should the promise of providing 'tulam' gold be incorporated into the bill itself? Provisions regarding the financial burden need to be incorporated into the legislation. Given the allegations of fund misappropriation involving fake certificates—particularly concerning the 'Shaadi Mubarak' scheme—strict criteria for beneficiary selection are likely to be included in the law. In the current political climate, if the Congress government were to neglect these schemes, it would send the wrong message to the public. Therefore, there is a greater than 90% probability that a bill granting statutory backing to the 'Kalyana Lakshmi' and 'Shaadi Mubarak' schemes will be introduced during the September Assembly session.

## Additional financial burden due to the provision of gold

Typically, the Telangana annual budget allocates between ¹ 2,000 crore and ¹ 2,250 crore for the 'Kalyana Lakshmi' and 'Shaadi Mubarak' schemes. On average, financial assistance is provided annually for the weddings of 2 lakh to 2.25 lakh young women from poor families. Under current regulations, each beneficiary receives ¹ 1,00,116. However, the Congress party announced in its manifesto that, in addition to the ¹ 1,00,116, it would provide one tulam (10 grams) of gold. If this pledge is enacted into law, budget estimates will undergo a drastic change. Currently, the price of a tulam (10 grams) of gold ranges between ¹ 70,000 and ¹ 75,000. Adding this gold cost of ¹ 75,000 to the existing provision of ¹ 1,00,116 means the government would have to spend over ¹ 1,75,000 per wedding—an increase of nearly 75% in the cost per beneficiary. Based on this calculation, and considering 200,000 beneficiaries annually, the budget allocation could surge from ¹ 2,250 crore to a range of ¹ 3,500 crore–¹ 3,800 crore. This implies an additional annual financial burden of approximately ¹ 1,500 crore on the government. Experts believe the government might incorporate certain legal and technical safeguards into the bill to manage this massive financial load—such as lowering the annual income limit or weeding out ineligible beneficiaries by linking Aadhaar and ration cards. These measures would reduce the number of beneficiaries and bring the budgetary burden under control. Alternatively, instead of providing physical gold, the guidelines could be modified to offer the equivalent value in the form of bonds or fixed deposits. Ultimately, granting statutory backing to a scheme should serve not merely to secure legal protection but to permanently safeguard the rights of the poor in a democracy. It remains to be seen whether the Congress government will demonstrate its sincerity by introducing a bill in the upcoming Assembly session or simply stall for time citing financial constraints. Regardless of which party wins or loses the political chess match, the ground reality is that the financial assistance provided for the marriages of destitute women must not be interrupted. The September sessions will serve as the guiding indicator in this regard.

FOLLOW US neti_dhatri | WATCH US Netidhatri TV | FOLLOW US netidhatri | FOLLOW US Netidhatri News
20-08-2026 నేటిధాత్రి

# స్వాతి నక్షత్రం రోజున యాదాద్రిలో గిరి ప్రదక్షిణ



యాదాద్రి, నేటిధాత్రి: యాదాద్రి, ఆగస్టు 19 స్వాతి నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో భక్తులు గిరి ప్రదక్షిణ నిర్వహించారు. స్వామివారి అనుగ్రహం కోసం భక్తులు భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణలో పాల్గొని, అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకున్నారు. గిరి ప్రదక్షిణ మార్గంలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రత తదితర ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్వాతి నక్షత్రం రోజున అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చిన్నందున. భక్తులు సహకరించాలని ఆలయ అధికారులు కోరారు. భక్తులు ప్రశాంతంగా, క్రమశిక్షణతో గిరి ప్రదక్షిణలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు. భక్తులు అధిక సంఖ్యలో ప్రశాంతంగా గిరిప్రదక్షిణను ముగించి స్వామివారి కృపకు ప్రార్థన అయినారు. గిరి ప్రదక్షిణ అనంతరము కొండపైకి చేరుకొని స్వామివారిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

# ప్రమాదం కనిపిస్తున్నా పట్టింపేదీ?..

**▶▶ చలివాగు వంతెనపై వీడని అధికారుల నిర్లక్ష్యం...**


వారం గడిచినా స్పందన కరువు...

పరకాల, నేటిధాత్రి: ప్రజా భద్రతకు సంబంధించిన సమస్యపై వార్త వెలువడిన సంబంధిత అధికారుల్లో స్పందన కనిపించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరకాల సమీపంలోని చలివాగు వంతెనపై భద్రతా లోపాలపై ఇప్పటికే ప్రజల్లో ఆందోళన నెలకొన్నప్పటికీ, అధికారులు ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టకపోవడం చర్చనీయాంశంగా మారింది. నిత్యం వాహనాలు, ప్రయాణికులు రాకపోకలు సాగించే ఈ మార్గంలో భద్రతా పరిస్థితులపై అధికారులు తక్షణమే దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

**▶▶ వార్త వచ్చినా.. స్పందనేదీ?....** చలివాగు వంతెన పరిస్థితిపై ప్రజల ఆందోళనను వెలుగులోకి తీసుకువస్తూ వార్త ప్రచురితమైనప్పటికీ సంబంధిత శాఖల నుంచి స్పష్టమైన స్పందన లేకపోవడం పై విమర్శలు వస్తున్నాయి. వంతెనపై సమస్యలు ఎక్కడ ఉన్నాయి వాటి తీవ్రత ఎంత మరమ్మత్తులు అవసరమా రక్షణ చర్యలు చేపట్టాలా అనే అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంది. అయితే వార్త వెలువడిన తర్వాత కూడా స్పందన లేకపోవడంతో సమస్య పరిష్కారంపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**▶▶ వర్షాకాలంలో మరింత ముప్పు....** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చలివాగులో నీటి ప్రవాహం పెరిగే సమయంలో వంతెన వద్ద పరిస్థితులు మరింత ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నప్పుడు వంతెనపై రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికుల భద్రతపై ఆందోళన చెందుతున్నారని పేర్కొంటున్నారు. పరిస్థితి మరింత తీవ్రం కాకముందే ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**▶▶ ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?....** వంతెనపై భద్రతకు సంబంధించిన సమస్యపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం అధికారుల దృష్టికి వచ్చినప్పటికీ చర్యలు లేకపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా అనుకోని ఘటన జరిగిన తర్వాత హడావుడిగా చర్యలు చేపట్టడం కంటే ముందుగానే సమస్యను గుర్తించి పరిష్కరించడం ముఖ్యమని అంటున్నారు. వంతెనను పరిశీలించి నిర్మాణ పరిస్థితిని అంచనా వేయాలని, అవసరమైన చోట మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు. వాహనదారులు, ప్రయాణికుల భద్రతకు అవసరమైన రక్షణ చర్యలను కూడా చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

**▶▶ వంతెన పరిశీలన ఎప్పుడు?....** ఇప్పటికైనా సంబంధిత అధికారులు చలివాగు వంతెనను సందర్శించి వాస్తవ పరిస్థితిని పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. వంతెన భద్రతపై సమగ్రంగా అంచనా వేసి అవసరమైన పనులను గుర్తించి, వాటిని త్వరితగతిన చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పత్రికల్లో ప్రచురితమైన వార్తలను అధికారులు సమస్యకు సంబంధించిన హెచ్చరికలుగా పరిగణించాలని స్థానికులు అంటున్నారు. అధికారులు స్వయంగా వంతెన వద్దకు వెళ్లి పరిశీలిస్తే సమస్య తీవ్రత స్పష్టమవుతుందని పేర్కొంటున్నారు.

**▶▶ ఇకనైనా మేల్కొంటారా....** చలివాగు వంతెనపై నెలకొన్న ఆందోళనకు తెరదించాలంటే సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వంతెనను పరిశీలించి ప్రజా భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు, మరమ్మత్తులు అవసరమైతే ఆలస్యం చేయకుండా పనులు ప్రారంభించాలని కోరుతున్నారు. వార్త వెలువడిన తర్వాత కూడా స్పందన లేకపోవడం ప్రజల్లో ఆందోళనకు కారణమవుతోంది. ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా ముందుగానే అప్రమత్తమై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చలివాగు వంతెన భద్రతపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

# పరకాలలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**▶▶ ఐక్యతకు ప్రతీకగా ఫోటోగ్రాఫర్ల జెండా ఆవిష్కరణ...**




పరకాల, నేటిధాత్రి: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పరకాల డివిజన్కు చెందిన ఫోటోగ్రాఫర్లు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సీనియర్, జూనియర్ ఫోటోగ్రాఫర్లు ఒకే వేదికపైకి చేరి ఫోటోగ్రాఫర్ల ఐక్యతకు ప్రతీకగా ప్రత్యేక జెండాను ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 19న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహిస్తారని ఫోటోగ్రాఫర్లు తెలిపారు. 1839లో ఫ్రాన్స్ ప్రభుత్వం డాగ్యురోటైప్ అనే తొలి ఫోటోగ్రఫీ ప్రక్రియను ప్రపంచానికి ఉచితంగా అందించిన రోజును గుర్తుచేసుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ముఖ్యమైన ఘట్టాన్ని భవిష్యత్ తరాలకు అందించే చారిత్రక సాధనమని అన్నారు. కాలానుగుణంగా మారుతున్న సామాజిక పరిస్థితులు, స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల జీవన విధానం, మానవ భావోద్వేగాలను చిత్రాల రూపంలో భద్రపరచడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఫోటోగ్రఫీ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాలకు అండగా నిలవడంతో పాటు, వృత్తిపరంగా ఎదురయ్యే సమస్యలను పరస్పరం చర్చించుకుని ఐక్యంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఫోటోగ్రాఫర్లలో ఐక్యత స్ఫూర్తిని చాటింది. ఈ కార్యక్రమంలో పరకాల డివిజన్కు చెందిన పలువురు సీనియర్, జూనియర్ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ పాలనలో వరంగల్ DMHO?

**▶▶ ఒకే అధికారికి రెండు కీలక బాధ్యతలు.. మున్సిపల్ కార్పొరేషన్ CMHOతో పాటు వరంగల్ DMHOగా ఇంచార్జ్ బాధ్యతలు..!**

**▶▶ వరంగల్ జిల్లాకు పూర్తి స్థాయి DMHO నియామకం ఎప్పుడూ?**




వరంగల్, నేటిధాత్రి: వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖకు పూర్తి స్థాయి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (DMHO) లేకపోవడంతో ఇంచార్జ్ పాలన కొనసాగుతోంది. మున్సిపల్ కార్పొరేషన్ CMHOగా పనిచేస్తున్న డాక్టర్ రాజారెడ్డికి వరంగల్ DMHOగా ఇంచార్జ్ బాధ్యతలు.. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలో ప్రజారోగ్య కార్యక్రమాల అమలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ, వైద్య సిబ్బంది పరిపాలన, ప్రైవేట్ వైద్య సంస్థల పర్యవేక్షణ వంటి కీలక బాధ్యతలు ఉంటాయి. ఇలాంటి కీలక శాఖకు పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో పరిపాలనపై ప్రభావం పడే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**▶▶ ప్రభుత్వ వెబ్సైట్లలో అధికారుల వివరాలపై గందరగోళం??.....** మరోవైపు, వరంగల్ జిల్లా అధికారిక వెబ్సైట్లో ఈ రోజుకి కూడా డాక్టర్ బి. సాంబశివరావును జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిగా పేర్కొంటోంది. వరంగల్ జిల్లా అధికారిక వెబ్సైట్లోనూ ఆయనను DM&HO, Warangal రూరల్ గా చూపిస్తోంది. ప్రస్తుతం డాక్టర్ రాజారెడ్డికి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించిన నేపథ్యంలో.. ప్రభుత్వ అధికారిక వెబ్సైట్లలో మాత్రం పాత అధికారి వివరాలు కొనసాగుతుండటం చర్చనీయాంశంగా మారింది. అధికారుల బదిలీలు, బాధ్యతల మార్పుల అనంతరం ప్రభుత్వ వెబ్సైట్లలో వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**▶▶ వరంగల్ కలెక్టర్ మేడం చొరవ తీసుకోవాలి!!.....** వరంగల్ జిల్లాకు పూర్తి స్థాయి DMHOను నియమించడంతో పాటు, ప్రభుత్వ అధికారిక వెబ్సైట్లలో అధికారుల వివరాలను తాజా సమాచారంతో అప్డేట్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ పనితీరుపై వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి, పూర్తిస్థాయి అధికారి నియామకానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పూర్తిస్థాయి నియామకంపై వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. అక్కడ నేనే.. ఇక్కడ నేనే..! ఒకే అధికారికి రెండు కీలక బాధ్యతలు...అసలు ఏం జరుగుతోంది? పంద్రాగస్టు క్రింది స్థాయి ఉద్యోగులకు ప్రశంస పత్రాలు ఇవ్వన్నట్టు హల్చల్.. కానీ జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారుల వివరాలు, బాధ్యతలు చూడాల్సిన అవసరం జిల్లా అధికారుల పైన ఉంటుంది అనేది వాస్తవం....రెండేసి బాధ్యతలు చూస్తున్న ప్రభుత్వ ఉన్నతాధికారుల పూర్తి వివరాలు త్వరలో మీ 'నేటిధాత్రి'లో..!

# మదీనగూడ మల్లన్న గుడి వద్ద హరితహారం

# 50 పూల మొక్కలు నాటిన బీఆర్ఎస్ నాయకులు



శేరిలింగంపల్లి, నేటిధాత్రి: మదీనగూడ పర్యావరణ సమతుల్యతను కాపాడటం మరియు రాబోయే తరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా మదీనగూడ డివిజన్లోని ప్రముఖ మల్లన్న గుడి ప్రాంగణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 'హరితహారం' కార్యక్రమాన్ని బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో మరియు పరిసర ప్రాంతాలలో 50 పూల మొక్కలను స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా నాటారు. ఈ సందర్భంగా కార్యక్రమ ముఖ్య నిర్వాహకులు మిద్దెల మల్లారెడ్డి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలను నాటి, వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చదనం పెంపొందించేందుకు తమ బృందం నిరంతరం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా ప్రతి బుధవారం క్రమం తప్పకుండా ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన అధికారికంగా ప్రకటించారు. పరిసర ప్రాంతాల ప్రజలు, యువత కూడా ఈ బృహత్ కార్యక్రమంలో భాగస్వాములుమై మొక్కలను దత్తత తీసుకొని పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో నిర్వాహకులు జనార్దన్ గౌడ్, మిద్దెల మల్లారెడ్డి, గంగారం, సంగారెడ్డి, షేక్ జమీర్, తిరుపతి రెడ్డి, శేఖర్ గౌడ్, రామకృష్ణ గౌడ్, సాబెర్, యమాలవలస రాజు కీలక పాత్ర పోషించారు. వీరందరూ స్వయంగా మొక్కలు నాటి, నీళ్ళు పోసి తమ వంతు బాధ్యతను నిర్వర్తించారు. హాజరైన ముఖ్య అతిథులు ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై బీఆర్ఎస్ నాయకుల చొరవను అభినందించారు. హాజరైన వారిలో:కోమిరిశెట్టి సాయిబాబా, మాధవరం రంగారావు, బొబ్బ నవత రెడ్డి, విజయ రెడ్డి, పార్నంది శ్రీకాంత్, శివరాజ్, డాక్టర్ సుదర్శన్, అల్లావుద్దీన్ పటేల్, బీరప్ప, సంకటి స్వామి, చందర్రావు, అనంత్ రెడ్డి, గౌస్, గంగారాం, సందీప్ రెడ్డి, గంగారాం సునీల్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు, బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు మరియు సహకరించిన స్థానిక నివాసులకు మిద్దెల మల్లారెడ్డి ప్రత్యేకంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నాయకులందరూ కలిసి 'జై తెలంగాణ.. జై జై తెలంగాణ' అంటూ పెద్దెత్తున నినాదాలు చేశారు.


# పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

**▶▶ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు...**



సిరిసిల్ల, నేటిధాత్రి: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో పేకాట స్థావరంపై జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం రాత్రి ఆకస్మికంగా దాడి చేశారు. ఈ ఘటనలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి నగదు, మొబైల్ ఫోన్లు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ అనిల్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, పట్టణ పోలీసులు కలిసి తనిఖీలు నిర్వహించారు. కొత్త బస్టాండ్ సమీపంలోని ఆర్టీసీ కార్ వాషింగ్ సెంటర్ వద్ద నమిలికొండ నర్సయ్య అద్దెకు తీసుకున్న ఇంట్లో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో దాడి నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.9,000 నగదు, 6 మొబైల్ ఫోన్లు, 52 పేకముక్కలు స్వాధీనం చేసుకుని సిరిసిల్ల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ నటేష్ తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిలో సిరిసిల్లకు చెందిన వొల్లాల రమేష్ (47), హుజురాబాద్‌కు చెందిన పెరాల కరుణాకర్‌రావు (52), ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లికి చెందిన నమిలికొండ నర్సయ్య (41), వేములవాడకు చెందిన ముత్యాల అఖిల్ (34), కోనరావుపేట మండలం పల్లె నిజామాబాద్‌కు చెందిన మెరుగు లక్ష్మణ్ (48), సిరిసిల్ల వెంకంపేటకు చెందిన గుండా సంతోష్ (43) ఉన్నారు. జిల్లాలో ఎక్కడైనా పేకాట, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, వాటికి స్థావరాలు ఏర్పాటు చేసినా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ సామగ్రి పంపిణీ.



చిట్యాల, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రభుత్వం అందజేసిన స్కూల్ బ్యాగులు, షూస్, దుప్పట్లు, భోజన ప్లేట్లు మరియు గ్లాసులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిట్యాల గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య విద్యార్థులకు సామగ్రిని అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి అవసరాలను ప్రభుత్వం గుర్తించి ఇలాంటి సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం సర్పంచ్ ఉపసర్పంచ్ లను శాలువతో సన్మానించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు, కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ ,పాఠశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్, వైస్ ప్రిన్సిపాల్ నీలం రవీందర్, గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ భారీ ర్యాలీ



**▶▶ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధం...**




పరకాల, నేటిధాత్రి: పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పరకాల పాలిటెక్నిక్ కళాశాల నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు సుమారు 250 మంది విద్యార్థులతో ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్,పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలని,ఎస్‌బీటీఈటీ బోర్డును మరింత అభివృద్ధి చేయాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని,హాస్టళ్లు,ల్యాబ్‌లు,కళాశాల భవనాల అభివృద్ధికి తగినన్ని నిధులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులు,సిబ్బంది సర్వీస్ నిబంధనలకు రక్షణ కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ఉద్దేశం లేదని ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని,లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కోకిల సాయి తేజ, పరకాల పట్టణ కార్యదర్శి ఎం.డి. అఫ్రోజ్‌తో పాటు ఎస్ఎఫ్ఐ నాయకులు విక్కీ,ప్రశాంత్, రాహుల్, నాగరాజ్, అభినవ్, బన్నీ, పాలిటెక్నిక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.

**▶▶ కార్మికుల నిరసన ప్రదర్శనకు సంఘీభావం ప్రకటించిన కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్....**



కమలాపూర్, నేటిధాత్రి: తమ సమస్యల సాధనకు గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన నిరసన, ధర్నా కార్యక్రమంలో కమలాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్ పాల్గొని సంఘీభావం ప్రకటించారు కార్మికుల సమస్యలపై మాట్లాడుతూ,పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను, వారి డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు నిర్వహిస్తున్న వృత్తి ఎంతో కష్టతరమైనదని, ప్రతిరోజూ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజల ఆరోగ్యం, గ్రామాల పరిశుభ్రత కోసం వారు చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. వారు ఎంత కఠిన పరిస్థితుల్లో పనిచేస్తున్నారో గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పట్టుబడ్డ అవినీతి తిమింగలం.



హైదరాబాద్, నేటిధాత్రి: ఏసీబీకి మరో అవినీతి తిమింగలం చిక్కింది. భవన నిర్మాణ అనుమతి ఫైల్‌ను ప్రాసెస్ చేసి, బిల్డింగ్ పర్మిట్ ఆర్డర్, వర్క్ కమెన్స్‌మెంట్ లెటర్ జారీ చేసేందుకు రూ.20 వేల లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. చార్మినార్ జోన్‌కు చెందిన సంతోష్‌నగర్ సర్కిల్–25 అధికారిణి సీహెచ్ ప్రభావతి ని ఏసీబీ సిటీ రేంజ్–1 అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. భవన నిర్మాణ అనుమతి కోసం ఓ వ్యక్తి ఇటీవల దరఖాస్తు చేసుకున్నాడు. ఆ ఫైల్‌ను ప్రాసెస్ చేసి, సంబంధిత భవన నిర్మాణ అనుమతి ఉత్తర్వుతో పాటు పని ప్రారంభ లెటర్ అందించాల్సిన బాధ్యత టౌన్ ప్లానింగ్ విభాగానికి ఉంది. అయితే ఈ పని పూర్తి చేసేందుకు ప్రభావతి సదరు వ్యక్తి నుంచి రూ.20 వేలు లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# సింగరేణి లాభాల తగ్గుదలపై స్పష్టత ఇవ్వాలి



**▶▶ రూ.6,393 కోట్ల నుంచి రూ.1,750 కోట్లకు లాభాలు ఎలా తగ్గాయి?**

**▶▶ పూర్తి ఆడిట్ లెక్కలను కార్మిక సంఘాలకు వెల్లడించాలి**

శ్రీరాంపూర్, నేటిధాత్రి: సింగరేణి సంస్థ లాభాలు భారీగా తగ్గినట్లు వస్తున్న వార్తలపై యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని విప్లవ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. 12వ వేతన ఒప్పందం అంశంతో పాటు సింగరేణి ఆర్థిక పరిస్థితిపై శ్రీరాంపూర్‌లో విప్లవ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. 2024--25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ రూ.6,393 కోట్ల లాభాలను ఆర్జించినట్లు ప్రకటించిందని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. సంస్థ అభివృద్ధి,భవిష్యత్ ప్రాజెక్టుల కోసం రూ.4,034 కోట్లను కేటాయించిన అనంతరం రూ.2,360 కోట్లను పరిగణనలోకి తీసుకుని,అందులో 34 శాతం లాభాల వాటాగా కార్మికులకు రూ.819 కోట్లు ప్రకటించినట్లు పేర్కొన్నారు. అయితే 2025--26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి లాభాలు సుమారు రూ.1,750 కోట్లకు తగ్గినట్లు వార్తలు రావడంతో అసలు లాభాలు ఎందుకు తగ్గాయనే దానిపై కార్మికుల్లో,కార్మిక సంఘాల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. కేవలం లాభాల మొత్తాన్ని మాత్రమే ఆధారంగా చేసుకుని నిర్ణయానికి రావడం సరైనది కాదని,బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్,అమ్మకాలు,ఆదాయం, ఖర్చులు,వేతన వ్యయాలు,భవిష్యత్ ప్రాజెక్టులకు కేటాయింపులు తదితర అంశాలు సంస్థ లాభాలపై ప్రభావం చూపుతాయని వివరించారు. రూ.6,393 కోట్ల నుంచి రూ.1,750 కోట్లకు లాభాలు తగ్గాయంటే సింగరేణి ఆదాయం మొత్తం అదే స్థాయిలో పడిపోయిందని అర్థం కాదని,మొత్తం లాభం,నికర లాభం,భవిష్యత్ పెట్టుబడులు, ఇతర కేటాయింపుల అనంతరం చూపిస్తున్న లాభం ఎంత అనే విషయాల్లో స్పష్టత రావాల్సి ఉందన్నారు. ఇందుకు సంస్థ ఆడిట్ చేసిన ఆర్థిక నివేదికలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. 2024--25లో సింగరేణి 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినట్లు సంస్థ పనితీరు నివేదికలో పేర్కొన్న నేపథ్యంలో,2025--26లో లాభాలు తగ్గడానికి ఉత్పత్తి, డిస్పాచ్,అమ్మకాలు,ఆదాయం, వ్యయాలు తదితర అంశాల్లో చోటుచేసుకున్న మార్పులను కార్మిక వర్గానికి వివరించాలని కోరారు. కార్మిక సంఘాల ప్రధాన డిమాండ్లు. రూ.6,393 కోట్ల లాభాల్లో ఏయే ఖర్చులు, కేటాయింపులు మినహాయించారో వెల్లడించాలి. రూ.1,750 కోట్ల లాభం ఏ ప్రాతిపదికన లెక్కించారో స్పష్టం చేయాలి. సంస్థ అభివృద్ధి, భవిష్యత్ ప్రాజెక్టుల కోసం ఎంత మొత్తం కేటాయించారో తెలియజేయాలి. బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్,అమ్మకాల ఆదాయంలో వచ్చిన మార్పులను వెల్లడించాలి. కార్మికుల లాభాల వాటాను ఏ లాభాల ప్రాతిపదికన నిర్ణయిస్తున్నారో స్పష్టం చేయాలి. పూర్తి ఆడిట్ చేసిన ఆర్థిక లెక్కలను కార్మికులకు,కార్మిక సంఘాలకు అందుబాటులో ఉంచాలి. ఈ అంశాలపై సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని విప్లవ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎం. పోచమల్లు (ఏఐఎఫ్‌టీయూ), శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి,అంబాల మహేందర్, సింగరేణి గని కార్మిక సంఘం (ఎస్‌జీకేఎస్) రాష్ట్ర నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఫోటో వెనుక ఒక కథ ఉంటుంది



**▶▶ మొగుళ్ళపల్లిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ముఖ్య అతిథులుగా ఎస్సై ముప్పు సురేష్, సర్పంచ్ చాట్ల విజయ రవీందర్...**

మొగుళ్ళపల్లి, నేటిధాత్రి: "ప్రతి ఫోటో వెనుక ఒక కథ ఉంటుంది" అనే నినాదంతో భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఫోటోగ్రఫీ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు లి సాగర్‌లి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి స్థానిక ఎస్సై ముప్పు సురేష్, స్థానిక సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ తో పాటు యూనియన్ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం యాసాని సాగర్ మాట్లాడుతూ, ఫోటోగ్రఫీ అనేది కేవలం వృత్తి కాదని, అది సమాజానికి అద్దం పట్టే ఒక శక్తివంతమైన సాధనమని అన్నారు. "ఒక మంచి ఫోటో వేయి మాటలతో చెప్పలేని విషయాన్ని చెబుతుంది. వరదలు, కరువులు, సంబరాలు, బాధలు – అన్నింటినీ కెమెరా కళ్ళతో ప్రపంచానికి చూపించే బాధ్యత మనపై ఉంది" అని అన్నారు. ఫోటోగ్రాఫర్ల కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం వారికి గుర్తింపు, సంక్షేమ పథకాలు అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎస్సై ముప్పు సురేష్ మాట్లాడుతూ, శాంతిభద్రతల నిర్వహణలో, నేరాల ఛేదనలో ఫోటోలు, వీడియోల పాత్ర చాలా కీలకమని అన్నారు. సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తున్న ఫోటోగ్రాఫర్ల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బాల వేణి వీరస్వామి ప్రధాన కార్యదర్శి నాగపురి తిరుపతి గౌరవ అధ్యక్షులు పెదం రాజేందర్ భూపాలపల్లి ఉపాధ్యక్షులు నాగపురి శ్రీనివాస్ యూనియన్ సభ్యులందరూ జాతీయ జెండాకు వందనం చేసి,. చివరగా హాజరైన వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

▶▶ 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఘనంగా రక్తదాన శిబిరం...

▶▶ రక్తదానంతో సామాజిక సేవలో ఫోటోగ్రాఫర్లు...

**మంచిర్యాల, నేటిధాత్రి:** 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియోగ్రఫీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఓల్డ్ లారీ అసోసియేషన్ భవన్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఫోటోగ్రాఫర్లు,వీడియోగ్రాఫర్లు తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంతో పాటు సమాజ సేవలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.ఫోటోగ్రఫీ రంగానికి చెందిన వారు తమ వృత్తితో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండటం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి మాజీ



డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,మేయర్ ధరణి మధుకర్,డిప్యూటీ మేయర్ సల్లా రమ్య,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల నరేష్, 34వ డివిజన్ కార్పొరేటర్ అగు సాగర్ హాజరై రక్తదాన శిబిరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా రక్తదానం చేసిన ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు కనకయ్య గౌడ్,జిల్లా అధ్యక్షుడు అప్పసు రాము,ప్రధాన కార్యదర్శి శ్వాస తిరుపతి, కోశాధికారి ముక్కెర శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి శ్రీపతి రవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న సుధాకర్,జిల్లా కుటుంబ భరోసా ఇన్‌చార్జి నూనె సురేష్,మాజీ జిల్లా అధ్యక్షుడు నల్ల సతీష్ కుమార్,పట్టణ అధ్యక్షుడు ఆసంపల్లి రాజబాబుతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు,18 మండలాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,కోశాధికారులు, ఫోటోగ్రాఫర్లు,వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## మల్యాలలో శ్రీ మహాలక్ష్మి ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

**చందుర్తి, నేటిధాత్రి:** చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శ్రీ మహాలక్ష్మి ఆలయ పునర్నిర్మాణానికి బుధవారం వేకువజామున భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కందాళై వెంకటరమణాచార్యులు, సీతారామ పంతులు వేద పండిత అర్చకుల మంత్రోచ్చారణలు, శరణుల



ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ మహాలక్ష్మి ఆలయం వెంగళరావు చెరువు కట్ట సమీపంలో ఉందన్నారు. ప్రస్తుతం ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామ పాలకవర్గం, ప్రజల ఐక్యతతో నూతన ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు.వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలోని మైసమ్మ గుడి పక్కన నూతన శ్రీ మహాలక్ష్మి ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించినట్లు చెప్పారు. ఆలయ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి, త్వరలోనే అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**మందమర్రి, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా మందమర్రి: మందమర్రి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఫోటో భవన్‌లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పసుల వెంకటస్వామి గారు తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు గారు హాజరయ్యారు.ముందుగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగేర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ లిఉఖ్కకుల నాగేశ్వరరావు గారు (తిలక్



ఫోటో స్టూడియో, బెల్లంపల్లి)లను ఘనంగా సన్మానించి, ఆత్మీయ జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్, మందమర్రి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మనిరాజ్, ఉపాధ్యక్షులు నక్క పవన్, ఆర్. సుజిత్, తాళ్లపల్లి రమేష్, సహ కార్యదర్శి పసుల రవి, కార్యనిర్వహణ కార్యదర్శి జూపక సాది, కుటుంబ భరోసా ఇన్‌చార్జీలు పట్టి సతీష్ బాబు, పగిడి రాజలింగు, మాజీ ఉపాధ్యక్షులు కామెర గణేష్, విక్టరీ అశోక్, కామెర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే సభ్యులు శంభోదు మనోజ్, ఐమాక్స్ ప్రసాద్, మామిడాల మధు, కేశవేణి హరికృష్ణ, కందుకూరి ప్రసాద్, వంశీ (ఆర్.కె.పి), సిరిపురం మేడి స్వామి, వెంకటస్వామి, బండి వంశీ, కుడిపూడి రాము, చింతల మహేష్, ఇప్ప వెంకటేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఫోటోగ్రఫీ రంగానికి సేవలందిస్తున్న ఫోటో ఓ వీడియో గ్రాఫర్స్ అందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఫోటోగ్రఫీ వృత్తి మరింత అభివృద్ధి చెందాలని, ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## అనూష- రాజు యాదవ్ వివాహానికి హాజరైన మొగుళ్లపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ

**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** మొగుళ్లపల్లి మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలోని ఫంక్షన్ హాల్‌లో పోతరవేణి కుటుంబానికి చెందిన చి.లా.సౌ. అనూష మరియు చి. రాజు యాదవ్ ల వివాహ వేడుక బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి మొగుళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ హాజరై



నూతన వధూవరులను ఆత్మీయంగా ఆశీర్వదించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు . నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మొగుళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు క్యాత రాజు రమేష్, నేటి దాత్రి మొగుళ్లపల్లి మండల రిపోర్టర్ చెక్క శ్రీధర్, వీణవంక సునీల్, గోనెల రాజు, క్యాత రాజు దశరథం తదితరులు పాల్గొన్నారు. వారంతా వధూవరులను అభినందించి వారి భవిష్యత్ జీవితం బాగుండాలని కోరుకున్నారు.వివాహానికి హాజరైన బంధుమిత్రులు, గ్రామస్తులు వధూవరులకు శుభాశీస్సులు అందించారు.

## అంకుసాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పర్యటన.

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో. మహిళ. శిశు. దివ్యాంగుల. వయోవృద్ధుల. ట్రాన్స్ జెండర్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సిరిసిల్ల పర్యటనలో భాగంగా ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రి చందన పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. బాల్య వివాహం బతుకు ఆగం చేస్తుందని. బాల్య వివాహాల వల్ల బాలికల విద్య ఆరోగ్యం భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని. ప్రతి బాలికకు విద్య రక్షణ సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత. తల్లిదండ్రులు బాధ్యత అని. తెలియజేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం అంకుసా పూర్ గ్రామంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టి బాలల హక్కులను కాపాడేందుకు గ్రామస్తులు చేస్తున్న కృషి అభినందనీయమని తెలియజేస్తూ. ప్రశంసించారు. అలాగే పిల్లల తల్లిదండ్రులు





బాల్య వివాహాలు చేసి పిల్లల భవిష్యత్తు పాడు చేయవద్దని. పిల్లలకు బాల్యంలో చదువు ముఖ్యమని పెద్దలు తల్లిదండ్రులు సాధ్యమైనంత మట్టుకు చదివించేబాధ్యత తీసుకోవాలని. పిల్లలకు చదివే తొలి అడుగు అని తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే అదే గొప్ప వరమని తెలియజేస్తూఅంకుశాపూర్ గ్రామానికి అవార్డు రాగా కమిషనర్ చేతుల మీదుగా అవార్డు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో. గ్రామ పంచాయితీ పాలకవర్గం రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారులు. ప్రభుత్వ పలు శాఖలకు చెందిన అధికారులు. పోలీస్ శాఖ వారుప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## చల్లా ధర్మారెడ్డి హౌస్ అరెస్ట్

**పరకాల, నేటిధాత్రి:** నర్సంపేట బంద్ నేపథ్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల పక్షాన ప్రశ్నిస్తే నిర్బంధించడం,ప్రభుత్వాన్ని నిలదీస్తే హౌస్ అరెస్ట్ చేయడం ఇదేనా ప్రజా



పాలన అని ప్రశ్నించారు.నర్సంపేట ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌కు పిలుపునిస్తే ఉద్యమానికి మద్దతు తెలిపే నాయకులను అడ్డుకోవడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడం ద్వారా ఆయనపై ప్రజల్లో ఉన్న అభిమానాన్ని చెరిపేయలేరని అన్నారు. నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని వ్యాఖ్యానించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించాలని,అక్రమ నిర్బంధాలను నిలిపివేయాలని చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రజలను విష జ్వరాల నుండి కాపాడాలి.

**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండల పరిధిలోని గ్రామాలలో పారిశుద్ధ్యం లోపం వలన అధిక దోమలు ఎక్కువై పిల్లలకు పెద్దలకు అందరికీ విష జ్వరాలు వస్తున్నాయి. వాటిని అరికట్టాలని రాయికోడ్ మండల యూసుఫూర్ గ్రామ సర్పంచ్ సంగారెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం వారు



మాట్లాడుతూ అధిక వర్షాలకు తోడు దోమల బెడదతో ప్రజలకు విష జ్వరాలు సోకుతున్నాయనీ ప్రజలను కాపాడే బాధ్యత ప్రభుత్వాన్నిదని అన్నారు. అనేక చోట్ల పారిశుద్ధ్య లోపం వలన దోమలు, ఈగలు పెరగడం ప్రజలను కుట్టడం వలన విష జ్వరాలు ప్రభలుతున్నాయనీ అన్నారు. విష జ్వరాల వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో సరైన డాక్టర్లను, నర్సులను 24 గంటలు అందుబాటులో ఉంచి, రక్త పరీక్ష కేంద్రాలను, మందులను సరిపడ ఉంచాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు. అవసరమైనటువంటి చోట మెడికల్ క్యాంపులను నిర్వహించి విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## జీవో నెం. 97ను తక్షణమే రద్దు చేయాలి



▶▶ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు: పీడీఎస్‌యూ...

▶▶ డిప్లొమా విద్య ప్రాధాన్యతను కాపాడాలి...

**నస్పూర్, నేటిధాత్రి:** యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం. 97ను తక్షణమే రద్దు చేయాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది.జీవోకు వ్యతిరేకంగా నస్పూర్‌లో బుధవారం పాలిటెక్నిక్ విద్యార్థులు చేపట్టిన శాంతియుత నిరసనకు పీడీఎస్‌యూ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు పి. సికిందర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి పథకం,జీవో నెం. 97 కారణంగా పాలిటెక్నిక్ విద్యార్థుల విద్యా భవిష్యత్తు తీవ్రంగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉందన్నారు. పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసిన అనంతరం ఇంజినీరింగ్‌లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు తాజా నిర్ణయాలు ఇబ్బందులు కలిగిస్తాయని పేర్కొన్నారు. డిప్లొమా కోర్సులను ఐటీఐలు,ఏటీసీలతో అనుసంధానం చేయడం వల్ల డిప్లొమా విద్యకు ఉన్న ప్రత్యేకత,ప్రాధాన్యత దెబ్బతింటుందని అన్నారు. సాంకేతిక విద్యను మరింత బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం.. డిప్లొమా విద్యను సాధారణ శిక్షణ స్థాయికి తీసుకెళ్లేలా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని విమర్శించారు.

▶▶ **ఎస్‌బీటీఈటీ స్వతంత్రతను కాపాడాలి....** స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌బీటీఈటీ) స్వతంత్రతను దెబ్బతీసే విధంగా జీవో నెం. 97 ఉందని పీడీఎస్‌యూ నాయకులు ఆరోపించారు. పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేక గుర్తింపు, సాంకేతిక విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలను ప్రభుత్వం కాపాడాలని డిమాండ్ చేశారు.

▶▶ **పీడీఎస్‌యూ ప్రధాన డిమాండ్లు....** జీవో నెం. 97ను వెంటనే రద్దు చేయాలి. పాలిటెక్నిక్ డిప్లొమా విద్య ప్రాధాన్యత,ప్రత్యేకతను కాపాడాలి. డిప్లొమా విద్యను ఐటీఐలు,ఏటీసీలతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. ఎస్‌బీటీఈటీ స్వతంత్రతను కాపాడాలి. డిప్లొమా విద్యార్థులకు ఇంజినీరింగ్‌లో ఉన్నత విద్య అభ్యసించే అవకాశాలను కొనసాగించాలి. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలపై విద్యార్థి సంఘాలు, సాంకేతిక విద్యా నిపుణులతో ప్రభుత్వం చర్చించాలి. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడకుండా తక్షణమే జీవో నెం. 97ను రద్దు చేసి పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చేయాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులను ఐక్యం చేసి మరింత పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు కే.కార్తీక్, జిల్లా నాయకుడు అంజి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి



▶▶ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చేరు, నేటిధాత్రి:** నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీదినోత్సవంపురస్కరించుకొని.. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ పటాన్చెరు వారి ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేక్



కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, ప్రతినిధులు పవన్, వీరేశం, రాజేశ్వర్, రజనీకాంత్, సుధాకర్, అశోక్, కార్తీక్ గౌడ్, నరసింహ, సునీల్, శంకర్, రవీందర్, సతీష్, సదానందం, అశోక్, మహిపాల్ రెడ్డి, వీరన్న, నరసింహ, పరమేశ్వరరావు, మురళి, నరేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ.


**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండలం కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ కారణాలతో చదువు మానేసిన వ్యక్తులకు ఇది ఒక వరమని చెప్పారు.



ఓపెన్ ఎస్ ఎస్ సి కోసం, పుట్టిన తేదీ ధ్రువీకరణ, ఆధార్ కార్డు, ( కుల ధ్రువీకరణ, ఒకవేళ ఉంటే) రెండు పాస్ ఫోటోలు, అవసరమని ఓపెన్ ఇంటర్ కోసం, పదవ తరగతి మెమొ, ఆధార్ కార్డు,( కుల ధ్రువీకరణ ఒకవేళ ఉంటే ), రెండు పాస్ ఫోటోలు మరియు నిర్ణీత ఫీజు తో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్యాల ను సంప్రదించాలని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, బొమ్మ రాజమౌళి, బుర్ర సదయ్య, సరళ దేవి, రామ్ నారాయణ, శ్రీనివాస్, ఉస్మాన్ అలీ, శంకర్, విజయలక్ష్మి, సాంబమూర్తి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ ఆర్మీ( భారత్ ఏక్తా మిషన్) జహీరాబాద్ పట్టణ నూతన కమిటీ నియామకం

**జహీరాబాద్, నేటిధాత్రి:** భీమ్ ఆర్మీ చీఫ్ ఆజాద్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్ గారి మరియు జాతీయ అధ్యక్షులు వినయ్ రతన్ సింగ్ గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ గారి అధ్యక్షతన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో నూతన కమిటీ నియామకం జరిగింది . వ్యవస్థలో మార్పు వచ్చినప్పుడే



నిజమైన స్వాతంత్రం వచ్చినట్టు అని జ్యోతి రావు పూలే గారి జీవిత విధానమే ఆదర్శంగా తీసుకుని భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) అడుగులు వేస్తుందని సిద్దు రావణ్ గారు అన్నారు బహుజన రాజ్యమే లక్ష్యంగా మాట్లాడుతూ యువతను కదిలిస్తే బహుజన రాజ్యం వైపే ఓట్లు మన సీట్లు అని యువతను ప్రశంసించారు ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించడం పాపమైందని బానిసలం కాదు మనం పాలకుల మౌదామని ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడిగా మహమ్మద్ అలీమ్ హుస్సేన్ గారిని నియమించారు. మరియు భీమ్ ఆర్మీ నాయకులు బాలరాజు, జైపాల్, రాహుల్, సిద్ధార్థ్ , రవీందర్ రాంచందర్ , మమ్మద్ ఫరూక్ మహమ్మద్ సద్దాం హుస్సేన్ మహమ్మద్ షఫీ హుస్సేన్ , మహమ్మద్ జమీల్ అబ్దుల్ గఫర్, మమ్మద్ మజార్ మహ్మద్ రాయిస్ తదితరులు పాల్గొన్నారు.

## గంట రవి కిరణ్ కుటుంబానికి మందమర్రి ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్థిక సహాయం

**మందమర్రి, నేటిధాత్రి:** మందమర్రి: మందమర్రి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శాశ్వత సభ్యులు కీ.శే. గంట రవి కిరణ్ గారి 11వ రోజు పెద్దకర్మ కార్యక్రమానికి అసోసియేషన్ ప్రతినిధులు హాజరై, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అసోసియేషన్ తరఫున రూ. 12,700/- (పన్నెండు వేల ఏడు వందల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని



అందజేశారు. కుటుంబానికి అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కష్టకాలంలో సభ్యుల కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం తమ బాధ్యత అని అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్ పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, గౌరవ సలహాదారు జాడి ముకుందం, ఉపాధ్యక్షులు ఆర్. సుజిత్, మాజీ ఉపాధ్యక్షులు కామెర గణేష్, విక్టరీ అశోక్, కామెర మహేందర్, కార్యనిర్వహణ కార్యదర్శి పగిడి రాజలింగు, సభ్యులు సంబోదు మనోజ్, కుటుంబ భరోసా ఇంచార్జ్ పట్టి సతీష్ బాబు ఐమాక్స్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంట రవి కిరణ్ గారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## నందిగామ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్‌చేరు, నేటిధాత్రి:** పటాన్చెరు మండలం నందిగామ గ్రామంలో బుధవారం నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం




ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. గ్రామీణ ప్రాంతాలలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, దేవేందర్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గీతంలో ఘనంగా ఫార్మకాలజీ దినోత్సవం

### అతిథిగా పాల్గొని, కీలకోపన్యాసం చేసిన ఐఐసీటీ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణమూర్తి శ్రీనివాసన్...

**పాటన్‌చేరు, నేటిధాత్రి:** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (జీఎస్పీ), 'మెరుగైన ఆరోగ్యం కోసం ఔషధ ఆష్కరణను ప్రోత్సహించడం' అనే ఇతివృత్తంతో రెండవ జాతీయ ఫార్మకాలజీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. భారతీయ ఫార్మకాలజీ వ్యవస్థాపకుడైన కల్నల్ ఆర్.ఎన్. చోప్రాను స్మరిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం, ఔషధ ఆవిష్కరణను ముందుకు తీసుకెళ్లడంలో, ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడంలో ఫార్మకాలజీ పోషిస్తున్న కీలక పాత్రను ప్రముఖంగా చాటింది. హైదరాబాదులోని సీఎస్ఐఆర్-ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణమూర్తి శ్రీనివాసన్ ముఖ్య అతిథిగా హాజరై, ఈ-అబ్ స్ట్రాక్ట్ పుస్తకాన్ని వర్చువల్ గా ప్రారంభించారు. 'ఔషధ ఆవిష్కణలో ప్రీక్లినికల్ ఫార్మకాలజీ: అంతర్దృష్టులు, సవాళ్లు, పురోగతులు, అవకాశాలు' అనే అంశంపై ఆయన ప్రసంగిస్తూ, ఔషధ ఆవిష్కణ, ప్రీక్లినికల్ నమూనాలు సమర్థత, భద్రత, ఎక్స్ పోజర్, అభివృద్ధి చెందుతున్న విధానాలు, పరిశోధనను సమర్థవంతమైన మందులుగా మార్చడంలో ఎదురయ్యే సవాళ్లపై



విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. వర్ధమాన ఫార్మసిస్టులు నూతన ఆవిష్కరణలను స్వీకరించాలని, శ్రేష్ఠతను సాధించాలని, ఫార్మాస్యూటికల్ పరిశోధన, ఆరోగ్య సంరక్షణకు అర్థవంతంగా దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఫార్మకాలజిస్టుల పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, మెరుగైన ఆధారాలు, మెరుగైన నిర్ణయాలు, వేగవంతమైన అనువాదం, మెరుగైన ఆరోగ్యాన్ని సాధించడమే అంతిమ లక్ష్యమని ఆయన అన్నారు. 'ఔషధ ఆవిష్కరణను మెరుగైన ఆరోగ్యం కోసం ఆధారాలుగా మార్చే వారధియే ప్రీక్లినికల్ ఫార్మకాలజీ' అని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలలో భాగంగా, ఫార్మకాలజీ, ఔషధ ఆవిష్కరణకు సంబంధించిన అంశాలపై ఒక ఈ-పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పరిశోధకులు చురుకుగా పాల్గొని తమ జ్ఞానాన్ని, సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ పోటీ కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వచ్చిన 120కి పైగా ఈ-పోస్టర్లను పరిశీలించి, వాటిలో మూడు అత్యుత్తమైన వాటిగా ఎంపిక చేసి, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతు లతో పాటు జ్ఞాపికలు, ఐదు వేలు, మూడు వేలు, రెండు వేల రూపాయల నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమం, విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు తదితరులు ప్రముఖ నిపుణులతో సంభాషించడానికి, ఫార్మకాలజీ, ఫార్మాస్యూటికల్ పరిశోధనలలో అభివృద్ధి చెందుతున్న అవకాశాలు, సవాళ్లపై అవగాహన పొందడానికి ఒక ఆసక్తికరమైన వేదికను అందించింది. బీ.ఫార్మసీ చివరి ఏడాది విద్యార్థిని రిధిమ స్వాగత నృత్యంతో కార్యక్రమం ప్రారంభం కాగా, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ సోనియా రాణి స్వాగతోపన్యాసం చేశారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్, కార్యక్రమ ఛైర్ పర్సన్ ప్రొఫెసర్ జి.శివకుమార్, అతిథిని సత్కరించి, వందన సమర్పణ చేశారు. శాస్త్రీయ ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో, మెరుగైన ఆరోగ్య ఫలితాల కోసం సురక్షితమైన, మరింత ప్రభావవంతమైన ఔషధాలను అభివృద్ధి చేయడంలో ఫార్మకాలజీ ప్రాముఖ్యతను ఈ వేడుక పునరుద్ఘాటించింది.

## ఫోటోగ్రాఫర్ మధు శీనుకు సన్మానం



▸▸బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్...

**భూపాలపల్లి, నేటిధాత్రి:** ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గల అంబేద్కర్ సెంటర్లో ఫోటోగ్రాఫర్ సోదరులకు సీనియర్ ఫోటోగ్రాఫర్ మన తెలంగాణ జిల్లా ఫోటోగ్రాఫర్ తోట శ్రీనివాస్, ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ పాలకుర్తి మధు గౌడ్ లకు శాలువ కప్పి సన్మానం చేసిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ ఫోటోలు అనేది లేకపోతే మనిషి యొక్క ప్రతిబింబం ఆగుపడేది కాదు అని వారు అన్నారుఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుప్పటి భద్రయ్య అదేవిధంగా స్థానిక ప్రజలు బిజెపి నాయకుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఏఐవైఎఫ్ జిల్లా నూతన కమిటీ నియామకం






**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్ లో అఖిల భారత యువ సమైక్య ఏఐవైఎఫ్ జిల్లా 3వ మహాసభలు ఘనంగా నిర్వహించిన జరిగింది ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ వలీవుల్లా ఖాద్రి హాజరైనారు ఈ సందర్భంగా నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షునిగా పెరుమాండ్ల కృష్ణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేముల శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులుగా కొమ్మెర రమేష్ చారి, బొల్లపల్లి తిరుపతి, జిల్లా సహాయ కార్యదర్శులుగా పంగా మహేందర్, దబ్బెట శరత్, కోశాధికారిగా ఎండి అజ్మత్ కౌన్సిల్ సభ్యులుగా గడ్డం స్వరూప, అజ్మీర ప్రేమ్ కుమార్, మిరియాల ప్రవీణ్ ఎన్నుకోవడం జరిగిందన్నారు....

## కెమెరా కంటికి కనువిందు..!

▸▸ఫోటోగ్రఫీ దే సందర్భంగా మాందారిపేట వద్ద ప్రకృతి సోయగాల దృశ్యం.



**పరకాల, నేటిధాత్రి:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట సమీపంలో ప్రకృతి సోయగాలు కెమెరా కంటికి కనువిందు చేస్తున్నాయి. రహదారికి ఇరువైపులా పరుచుకున్న పచ్చదనం,దట్టమైన చెట్లు,కొండల నేపథ్యం,ప్రశాంతమైన వాతావరణం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.ప్రధాన రహదారిపై సాగుతున్న వాహనాల రాకపోకలు,చెట్ల కొమ్మల మధ్య నుంచి కనిపించే కొండలు,పచ్చని ప్రకృతి దృశ్యాలు కలిసి ఫోటోగ్రాఫర్లకు ఆహ్లాదకరమైన ఫ్రేమ్ను అందిస్తున్నాయి.పట్టణ జీవనానికి భిన్నంగా కనిపించే ఈ సహజ సౌందర్యం ప్రయాణికులను సైతం ఆకట్టుకుంటోంది.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఇలాంటి అద్భుత ప్రకృతి దృశ్యాలను కెమెరాలో బంధించడం ద్వారా పరకాల ప్రాంతంలోని సహజ అందాలను మరింతగా వెలుగులోకి తీసుకురావచ్చని ఫోటోగ్రఫీ అభిమానులు పేర్కొంటున్నారు.మారుతున్న కాలంతో కనుమరుగయ్యే దృశ్యాలను చిత్రాల రూపంలో పదిలపరచడమే ఫోటోగ్రఫీ ప్రత్యేకత అని వారు తెలిపారు.

## ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్గా గడ్డం కోమల



**పరకాల, నేటిధాత్రి:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్గా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పరకాల మండలం నాగరం గ్రామానికి చెందిన గడ్డం కోమలను బుధవారం పరకాల మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో రామకృష్ణ,ఏపీవో ఇందిరా సన్మానించారు. ఈ సందర్భంగా కోమలకు శుభాకాంక్షలు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు,మండల పరిషత్ అధికారులు,సిబ్బంది,వీవీజీ రాంజీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లకు ఘన సన్మానం



కాకతీయ ప్రెస్క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం....

**భూపాలపల్లి, నేటిధాత్రి:** ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ ప్రెస్క్లబ్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పత్రికల్లో పనిచేస్తున్న సీనియర్ ఫోటోగ్రాఫర్లు పాలకుర్తి మధు, బండ మోహన్, తోట శ్రీనివాస్లను బుధవారం కాకతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్టు మిత్రులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ క్యాతం సతీష్కుమార్ మాట్లాడుతూ.. “ఫోటోగ్రాఫర్లు సమాజానికి కళ్లలాంటి వారని,ఒక ఫోటో వెయ్యి పదాలకంటే ఎక్కువ ప్రభావాన్ని చూపుతుందని, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే చిహ్నంగా ఫోటో నిలుస్తుందన్నారు. ప్రజల సమస్యలు, సంఘటనలను కెమెరాలో బంధించి చరిత్రగా నిలిపే ఫోటోగ్రాఫర్ల సేవలు అభినందనీయం” అన్నారు. ఎండ, వాన, చలి లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తూ వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువస్తున్న ఫోటోగ్రాఫర్లను సమాజం గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లందరికీ ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్యామల శ్రీనివాస్, భూమిరెడ్డి శేఖర్, నాని, సాంబయ్య, ప్రవీణ్, పవన్, దేవేందర్, చంద్రమౌళి మాచర్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత వ్యసనముక్త సమాజం కోసం బ్రహ్మకుమారీల కృషి

**పరకాల,నేటిధాత్రి:** యువత వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని రాజయోగ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్,ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధులు సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్,మిషన్ స్పందన్ సహకారంతో విద్యార్థులకు వ్యసన విముక్తిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయోగ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్కు చెందిన విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఆరోగ్యం,మంచి ప్రవర్తన,మనశ్శాంతి ఎంతో ముఖ్యమని తెలిపారు. సిగరెట్లు,గుట్కా,మాదకద్రవ్యాలతో పాటు చరవాణిని అతిగా ఉపయోగించడం వంటి అలవాట్లు యువతపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ యోగ సాధన ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులకు యోగ సాధన పద్ధతులను స్వయంగా ప్రదర్శించి,వాటి ప్రయోజనాలను వివరించారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణంలో నేను భాగస్వామిని అవుతానంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో



బ్రహ్మకుమారీస్ సంస్థ పరకాల సమన్వయకర్త సాంబమూర్తి,కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. సంతోష్ కుమార్,వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్. మల్లయ్య,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అలిషాల అశోక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెప్పులు లేని ఈ పాఠశాలలోని 85 మంది విద్యార్థులకు చెప్పులు పంపిణీ.



**జహీరాబాద్, నేటిధాత్రి:** కోహీర్, కోహీర్ మున్సిపాలిటీ, 15వ వార్డు ప్రతినిధి కౌన్సిలర్ శ్రీ అస్లాం జైద్, ఎంపీపీఎస్ బాలుర పాఠశాలలోని అర్హులైన విద్యార్థులకు చెప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అస్లాం జైద్ మాట్లాడుతూ, జ్ఞానాన్ని అభ్యసించే విద్యార్థులకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలి, ఎందుకంటే వారే మన భవిష్యత్తు అని అన్నారు. కోహీర్ నగర నడిబొడ్డున ఉన్న ఈ పాఠశాల పరిస్థితి దిగజారుతోందని చెప్పడానికి విచారంగా ఉంది. విద్యార్థులు నడవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తప్పక గమనించాలి. చెప్పులు లేకుండా నడవడంలో ఎదురయ్యే ఇబ్బందుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. మనం అనవసరమైన ఆచారాలు, సంప్రదాయాలు కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నాము. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. చెప్పులు లేని ఈ పాఠశాలలోని 85 మంది విద్యార్థులకు చెప్పులు పంపిణీ చేశామని అస్లాం జైద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాజిద్ జానీ, ముహమ్మద్ ఇమ్రాన్ అడ్వకేట్, సయ్యద్ అజ్మత్, ముహమ్మద్ సిరాజుద్దీన్ రాబిల్, ముహమ్మద్ యాసిన్, హుస్సేన్ సికందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దళిత విలేఖరిపై దాడి చేసిన అగ్రవర్ణ వ్యక్తులను అరెస్టు చెయ్యలేదు

▸▸సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్...

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దళిత విలేకరి ఆర్.బి న్యూస్ ఛానల్ రిపోర్టర్ పుల్ల రవితేజను పరామర్శించిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల ఆర్బి న్యూస్ ఛానల్ విలేకరి పై దాడి జరిగి నాలుగు రోజులు అవుతున్న ఇప్పటివరకు ఆ వ్యక్తులను అందరిని పోలీసులు అరెస్టు చేయకపోవడంలో అంతర్యం ఏమిటి వారు అన్నారు



# ఎమ్మెల్యే,మాజీ ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం.



**జహీరాబాద్, నేటిధాత్రి:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్రావు పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు, ప్రభుత్వ ఆసుపత్రులను పరిశీలించేందుకు వెళ్తున్న ఒక ప్రజాప్రతినిధిని అడ్డుకుని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలను తెలుసుకునేందుకు టిమ్స్ ఆసుపత్రికి వెళ్లాలనుకున్న హరీశ్రావు హౌస్ అరెస్ట్ చేయడం, ఆయనతో పాటు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, సమస్యలను లేవనెత్తుతున్న ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. అరెస్టులు, నిర్బంధాలతో ప్రజల గొంతును అణచివేయలేరు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ప్రశ్నించే హక్కు ఉంది. ప్రజాప్రతినిధులు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీయడం వారి బాధ్యత. ఆ బాధ్యతను నిర్వర్తిస్తున్న హరీశ్రావు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం ప్రజాస్వామ్య హక్కులను గౌరవించి, ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలను ప్రభుత్వం మానుకోవాలి,

# కోదాడలో ఘనంగా మై ఆటో ఇస్ సేఫ్ అవగాహన సదస్సు..ఎస్పీ నరసింహ

**కోదాడ, నేటిధాత్రి:** పట్టణంలోని స్థానిక కాశీనాథ్ ఫంక్షన్ హాల్ లో ఎస్పీ ఆధ్వర్యంలో మై ఆటో ఇస్ సేఫ్ ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించారు. ఆటో డ్రైవర్లు పాటించాల్సిన భద్రతా నియమాలు, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణం అందించే మార్గాలపై ఈ కార్యక్రమంలో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఎస్పీతోపాటు స్థానిక పోలీసులు ట్రాఫిక్



అధికారులు ఆటో యూనియన్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ఆటోలకు ప్రత్యేక క్యూఆర్ కోడ్ లేదా భద్రతా నంబర్లు కేటాయించడం మహిళలు మరియు ప్రయాణికుల భద్రతను పెంపొందించడం. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని మద్యం తాగి వాహనాలు నడపకూడదని ఎస్పీ హెచ్చరించారు. ప్రతి ఆటోకు భద్రతా గుర్తింపు ఉండాలని సూచించారు. ఆటో డ్రైవర్లకు అవగాహన: అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని డ్రైవర్లకు సూచనలు చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా కోదాడ పట్టణంలో ఆటో ప్రయాణం మరింత సురక్షితంగా మారిందని వక్తలు అభిప్రాయపడ్డారు. చివరిగా ఆటో డ్రైవర్లకు భద్రతా స్టిక్కర్లను అందజేసి ప్రమాద రహిత ప్రయాణాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కోదాడ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్, మై ఆటో ఇస్ సేఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి, పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ చైర్మన్ కు స్వాగతం పలికిన ఈడి తిరుపతి

**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారుల రివ్యూ వచ్చిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తిరుపతి వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సుకీర్తి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికినారు





## మెట్ పల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ దినోత్సవం


**మెట్పల్లి, నేటిధాత్రి:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్ముల శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని కుట్టుమిషన్ కేంద్రం వద్ద మెట్పల్లి పట్టణ సీనియర్ ఫోటోగ్రాఫర్స్ లయన్స్ క్లబ్ సభ్యులు



గుండా రాకేష్ సాంబార్ శ్రీనివాస్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్ముల శ్రీనివాసరావు శాలువతో సన్మానం చేశారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు ప్రతి సంవత్సరం సీనియర్ ఫోటోగ్రాఫర్లు సన్మానించడం జరుగుతుందని అలాగే ఉమెన్ రైస్ డే కూడా జరగడం జరిగిందని అలాగే ప్రతి రంగంలో ఉన్న దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రెటరీ బొమ్మల శివ ట్రెజర్ జోగా జగదీశ్వర్ ఇల్లెందుల శ్రీనివాస్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మాంటిస్సోరి స్కూల్లో బుక్స్టాల్ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలి

▸▸కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీధర్...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లా కేంద్రంలో మాంటిస్సోరి స్కూల్లో విద్యార్థుల నుంచి పుస్తకాలు, స్పోర్ట్స్ యూనిఫామ్స్, టీషర్ట్స్ తదితర వస్తువుల పేరుతో నగదు వసూలు చేస్తూ సరైన జీఎస్టీ బిల్లులు ఇవ్వకుండా రశీదులు అందిస్తున్న వ్యవహారంపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీధర్ డిమాండ్ చేశారు. స్కూల్ రన్నింగ్ అవర్స్లోనే విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలు, టెస్ట్ బుక్స్, టీషర్ట్స్, స్పోర్ట్స్ యూనిఫామ్స్ తదితర వస్తువులు. మిలీనియం బుక్ స్టాల్ ద్వారా విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న నగదుకు సరైన పన్ను వివరాలు కలిగిన బిల్లు ఇవ్వకుండా చేతిరాత రశీదులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు సమాచారం, పారదర్శక ధరల వివరాలు, చెల్లుబాటు అయ్యే బిల్లులు లేకుండా విద్యార్థులపై పుస్తకాలు, యూనిఫామ్స్ కొనుగోలు విషయంలో ఒత్తిడి ఉంటే అది తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని ఆత్కూరి శ్రీధర్ అన్నారు. స్కూల్లో బుక్స్టాల్ నిర్వహణకు ఎలాంటి అనుమతులు ఉన్నాయి? విక్రయాలకు సంబంధించి జీఎస్టీ రిజిస్ట్రేషన్, బిల్లింగ్ విధానం, ధరల నిర్ణయం ఎలా ఉంది? అనే అంశాలపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేయాలని కోరారు. అనుమతులు లేకుండా బుక్స్టాల్ నిర్వహిస్తున్నట్లు తేలితే వెంటనే మూసివేయాలి. విద్యార్థుల నుంచి అధిక ధరలు వసూలు చేసినా, పన్ను నిబంధనలు ఉల్లంఘించినా, సరైన బిల్లులు ఇవ్వకపోయినా సంబంధిత శాఖలు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులపై అనవసర ఆర్థిక భారం మోపకుండా స్కూల్ యాజమాన్యం పారదర్శకంగా వ్యవహరించాలని, విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలు మరియు యూనిఫామ్స్ కొనుగోలులో తల్లిదండ్రులకు సరైన ఎంపిక స్వేచ్ఛ కల్పించాలని ఆయన కోరారు. ఈ వ్యవహారంపై విద్యాశాఖ, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు తక్షణమే తనిఖీ నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందు వెల్లడించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీధర్ డిమాండ్ చేశారు.

# ప్రతి శాఖ పనితీరుపై సమీక్ష.. అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి



**జైపూర్, నేటిధాత్రి:** మండల అభివృద్ధి,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. 45 రోజులకు ఒకసారి నిర్వహించే ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి,రెవెన్యూ డివిజనల్ అధికారి గూడూరి శ్రీనివాస్ రావు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు రావు,తహసీల్దార్ వనజా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను సమర్పించారు. ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల పురోగతి,ఎదురవుతున్న సమస్యలు,వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు. ప్రతి శాఖ పనితీరును అధికారులు క్షుణ్ణంగా సమీక్షించారు. ముఖ్యంగా వ్యవసాయం,విద్య,వైద్యం, గ్రామీణాభివృద్ధి,సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేకంగా చర్చించారు. రైతులకు అందుతున్న సబ్సిడీలు,పంటల సాగు పరిస్థితులు,విద్యా ప్రమాణాల మెరుగుదలకు తీసుకుంటున్న చర్యలు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు,వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను సమీక్షించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సేవలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా? వాటి నాణ్యత ఎలా ఉందనే అంశాలపైనా దృష్టి సారించారు. అనంతరం వివిధ గ్రామాల సర్పంచ్లు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి,ఆర్డీఓ గూడూరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు సక్రమంగా చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం ముదిగుంట గ్రామ సర్పంచ్ ఆకుల రవికుమార్,పంచాయతీ కార్యదర్శి సురేష్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ జి. భాగ్యలక్ష్మి,వివిధ గ్రామాల సర్పంచ్లు,సంబంధిత శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పురుగుల నివారణకు సుటాతీయాన్ను వాడండి

కంపెనీ ఆర్ఎస్ఎం శ్రీనివాస్ రెడ్డి...

**శాయంపేట, నేటి ధాత్రి:** శాయంపేటమండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో సుదర్శన్ ఫార్మ్ కంపెనీ డీజీఈ రాజు ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎస్ఎం శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. పత్తి వంటలో తెల్ల దోమ,పచ్చదోమ, పేనుబంక,పిండినల్లి వంటి రసం పీల్చే పురుగుల నివారణకు సుదర్శన్ ఫార్మ్ కెమికల్స్ వారి సుటాతీయాన్ మందును,సుఫ్లెక్స్ గుళికలు వినియోగించాలని రైతులకు సూచించారు. వివిధ గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్లి పత్తి పంటలను పరిశీలించారు. రసం పీల్చే పురుగుల వల్ల పంటకు కలిగే నష్టాన్ని రైతులకు వివరించారు. తెల్లదోమ,పచ్చదోమ ఆకుల రసాన్ని పీల్చడం వల్ల ఆకులు



పసుపు రంగులోకి మారి ముడుచుకుపోతా యని తెలిపారు. అదేవి ధంగా పత్తిలో వచ్చే పేను బంక,పిండినల్లి మొక్కలపై జిగట పదార్థాన్ని విసర్జించ డం వల్ల ఆకులపై నల్లటి బూజు ఏర్పడు తుంద ని,దీంతో కిరణజన్య సంయోగక్రియ తగ్గి పంట దిగుబడి పడిపోయే అవకాశం ఉందని వివరిం చారు. ఇలాంటి పురుగుల నివారణకు సుటాతీయా న్ను వినియోగించాలని రైతులకు సూచించారు. పత్తి పంటలో సకాలంలో పురుగు నివారణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. అదేవిదంగా పొలంలో ఆకుచుట్టూ పురుగులకు సుఫ్లెక్స్. గుళికలను వాడాలని,కంపెనీకి సంబం ధించిన అన్ని రకాల ప్రాడె క్టుల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్ర మంలో ఏరియా సేల్స్ మేనేజర్ చిట్టిరెడ్డి కిషోర్రెడ్డి సర్పంచ్ ఎడ్ల స్వరూప సుధాకర్,బాపూరావు,శంకర్రావు,సుధాకర్,రాజు కుమార్, గోపాల్రావు, రాజు,శ్రీనివాస్,రామయ్య,నాగేశ్వర్రావు,రాజన్న పాల్గొన్నారు.

## విలేఖరి పుల్ల రవితేజపై దాడి చేసిన నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు మర్డర్ కేసు పెట్టి వెంటనే అరెస్టు చేయాలి.

దళిత బహుజన సంఘాల డిమాండ్....



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ యువజన మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తిక్క సంపత్ ఆధ్వర్యంలో ఆర్ బి న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరి పుల్ల రవితేజ పై దాడి చేసిన నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి వారు మాట్లాడుతూ చిట్యాల మండలం చింతకుంట రామయ్య పల్లి రైతుకు జరిగిన అన్యాయంపై ఎలక్ట్రానిక్ మీడియాలో వార్త కవర్ చేశాడని ఆర్ బి న్యూస్ విలేకరి పుల్ల రవితేజ పై ఆదివారం రాత్రి ఇంట్లో చోరబడి దాడి చేసిన నిందితులను సంబంధించిన అధికారులు గుర్తించి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంట్లో మహిళ అని చూడకుండా కులం పేరుతో దూషిస్తూ నాన్న బూతు మాటలు తిడుతూ రవితేజను విపరీతంగా కొట్టడం సిగ్గుచేటన్నారు. ఈ సంఘటనపై సంబంధించిన అధికారులు డి.ఎస్.పి తక్షణమే సమగ్ర విచారణ జరిపించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు నిందితులు ఎంతటి వారైనా చట్టం ముందు అందరూ సమానులే అని వారు అన్నారు. వివిధ పత్రికల విలేకరులు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు వార్తలు సేకరించి కవర్ చేయడం వారి వృత్తి ధర్మం ఇది గిట్టని వాళ్లు ఇలా దాడి చేయడం సిగ్గుచేటన్నారు సంబంధించిన అధికారులు చట్టారీత్యా చర్యలు తీసుకోనట్లయితే దళిత సంఘాల ఆధ్వర్యంలో దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు చేపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు పసునూటి శంకర్ అంబేద్కర్ సంఘం మండల నాయకులు కుక్క ముడి బాబు దూడపాక శ్రీనివాస్ చిలువేరు ఉదయాకర్ ఆలూరు మొగిలి మైనార్టీ మండల నాయకులు ఎండి సైదులు పాషా గడ్డమీద సాంబయ్య మాదాసు లక్ష్మణ్ పాల్గొన్నారు

# ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు పక్కదారి మళ్లిస్తే కఠిన చర్యలు

▶▶రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు....



**భూపాలపల్లి, నేటిధాత్రి:** బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సి, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, ఆర్ ఓ ఆర్, ఉద్యోగుల పదోన్నతులు, ఉప ప్రణాళిక నిధులు వినియోగం, సంక్షేమం, హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పథకాల అమలు, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల పురోగతి తదితర అంశాలపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో కమిషన్ ఛైర్మన్, సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ మంజూరైన నిధులను ఎస్సి, ఎస్టీ ఆవాసాలకు ఖర్చు చేయకపోతే ఆయా శాఖల అధికారులదే భాధ్యత ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రజల సమస్యలను కేవలం కార్యాలయాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరిగే అఘాయిత్యాలకు సంబంధించిన కేసుల విషయంలో పోలీసులు, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఛైర్మన్ సూచించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల పురోగతిపై సమీక్షించారు. కేసుల దర్యాప్తు, బాధితులకు న్యాయం, పరిహారం అందించడం వంటి అంశాల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కేసుల పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు సంబంధిత అధికారులను ఆయన అభినందించారు. ప్రమోషన్లలో రోస్టర్ రిజర్వేషన్లు తప్పనిసరిగా పాటించాలి ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించే సమయంలో రోస్టర్ రిజర్వేషన్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రమోషన్లలో రిజర్వేషన్ నిబంధనల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, సంబంధిత అధికారులు నిబంధనలను పూర్తిగా పాటించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులకు భంగం కలగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బాధితులకు పరిహారంతో పాటు ఉపాధి, పునరావాసం తీవ్రమైన నేరాలకు, ముఖ్యంగా హత్య, అత్యాచారం వంటి ఘటనలకు గురైన ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలను కేవలం పరిహారంతోనే వదిలేయకుండా వారి పునరావాసంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఛైర్మన్ సూచించారు. నిబంధనల ప్రకారం అర్హులైన బాధితులకు పరిహారం అందించడంతో పాటు అవసరాన్ని బట్టి ఉపాధి అవకాశాలు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు, గృహ వసతి, పునరావాస సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నిలదొక్కుకునేలా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి గ్రామంలో సివిల్ రైట్స్ డేను సమర్థవంతంగా నిర్వహించాలి ప్రతి నెల గ్రామ స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలకు కేవలం కింది స్థాయి సిబ్బంది మాత్రమే కాకుండా తహశీల్దార్లు, ఎస్ఐలు, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. గ్రామీణ ప్రజలకు ఎస్సీ, ఎస్టీల హక్కులు, చట్టపరమైన రక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అందుబాటులో ఉన్న ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలపై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామస్థాయిలోనే ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి గ్రామీణ ప్రాంతాల్లో భూ వివాదాలు, ఇతర నేరాల నియంత్రణకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందని ఛైర్మన్ పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి పంచాయతీ నిధులు లేదా సీఎస్ఆర్ నిధుల ద్వారా సిసి కెమెరాలు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీటీవీ నిఘా పెంచడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు నేరాలు జరిగినప్పుడు దర్యాప్తుకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే ఎస్సీ, ఎస్టీ ప్రజల పట్ల అధికారులు మానవీయ కోణంతో, గౌరవప్రదంగా వ్యవహరించాలని అన్నారు.ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, వాటిని నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలపై నమ్మకం పెరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత శాఖలు సమయపాలనతో పరిష్కరించాలని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల అమలుపై నిరంతర పర్యవేక్షణ ఎస్సీ, ఎస్టీల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుపై జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఛైర్మన్ సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను అధికారులు ప్రాధాన్యతతో పరిష్కరించి, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు. అధికారుల సమన్వయంతోనే మెరుగైన ఫలితాలు ఎస్సీ, ఎస్టీల సంక్షేమం ఒక్క శాఖ బాధ్యత కాదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో అధికారుల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేసి, క్షేత్రస్థాయిలో పథకాల అమలును పర్యవేక్షించాలని సూచించారు. విదేశీ విద్యా, బాధితులకు పరిహారం, కులాంతర వివాహం చెల్లింపులు పెండింగ్ ఉన్నవాటి నివేదిక అందించాలని ఎస్సీ అభివృద్ధి అధికారిని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బాధితులకు కమిషన్ సూచించిన విధంగా ఇళ్ళు కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి నెల క్రమం తప్పక పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ అత్యాచార తదితర సంఘటనలపై తక్షణమే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కమిషన్ నుండి 6 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో మూడు కేసులు విచారణలో ఉన్నట్లు తెలిపారు. అనంతరం చైర్మన్ కు సబ్బులు జ్ఞాపిక అందచేశారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు కుసురు నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మి నారాయణ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఆర్వో వసంత కుమారి, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీల్ జై భీం, ఆర్డీఒలు హరికృష్ణ, రవీందర్, కాటారం, భూపాలపల్లి డీఎస్పీలు సూర్య నారాయణ, సంపత్ రావు, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడీవోలు వివిధ శాఖల జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాల కూల్చివేత.. నాయకుల నిర్బంధం.. ఇదేనా ప్రజారాజ్యం

▶▶నర్సంపేట బంద్‌కు ప్రజల స్వచ్ఛంద మద్దతు..

▶▶అరెస్టులు, గృహ నిర్బంధాలపై బీఆర్ఎస్ ఆగ్రహం...



**నర్సంపేట, నేటిధాత్రి:** అభివృద్ధి ప్రదాతగా ప్రజల గుండెల్లో నిలిచిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని రాత్రికి రాత్రే తొలగించడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. విగ్రహం తొలగింపును ప్రశ్నించేందుకు వస్తున్న నాయకులను అడ్డుకోవడం, అరెస్టులు చేయడం, ప్రజాప్రతినిధులను గృహ నిర్బంధంలో ఉంచడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీఆర్ఎస్ నర్సంపేట డివిజన్ కోఆర్డినేటర్, ఖానాపురం మాజీ ఎంపీపీ, మాజీ సొసైటీ చైర్మన్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఆరోపించారు. నర్సంపేట పట్టణ నాయకులు మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ తో కలిసి మీడియాతో మాట్లాడుతూ శాంతియుతంగా నిర్వహించిన నర్సంపేట బంద్‌కు సంఘీభావం తెలిపేందుకు వస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును జనగామలో అడ్డుకుని అరెస్టు చేయడం, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్‌ను వరంగల్‌లో గృహ నిర్బంధంలో ఉంచడం, ఇతర నాయకులను ఎక్కడికక్కడ నిర్బంధించడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. విగ్రహం తొలగింపుకు భారీగా పోలీసు బలగాలను మోహరించడమేంటని ప్రశ్నించారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిలో పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన కృషిని ప్రజలు మరచిపోలేరని అన్నారు. మెడికల్ కాలేజీ, రహదారులు, సాగునీటి తదితర అభివృద్ధి కార్యక్రమాల కోసం ఆయన చేసిన కృషి ప్రజల మదిలో నిలిచిపోయిందని తెలిపారు. ప్రజల మద్దతు ఉందని భావిస్తే ప్రజల మధ్యకు వచ్చి సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. మాజీ మంత్రులు, మాజీ ప్రజాప్రతినిధులను రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనకుండా నిర్బంధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం ద్వారా ప్రజా ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు.

▶▶**బంద్‌కు సహకరించిన వారికి కృతజ్ఞతలు...** బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చిన నర్సంపేట సంపూర్ణ బంద్‌కు స్వచ్ఛందంగా సహకరించిన వర్తక, వ్యాపార వర్గాలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, పెట్రోల్ పంపుల నిర్వాహకులు, ఆటో, ఆర్టీసీ డ్రైవర్లు, నియోజకవర్గ ప్రజలకు తక్కళ్లపల్లి రవీందర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. బంద్ విజయవంతం కావడం పెద్ది సుదర్శన్‌రెడ్డిపై ప్రజల్లో ఉన్న అభిమానం, గౌరవానికి నిదర్శనమన్నారు. ఎన్ని అరెస్టులు చేసినా, ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భయపడబోరని పేర్కొన్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని తొలగించిన చోటే తిరిగి ప్రతిష్ఠించేందుకు ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని తక్కళ్లపల్లి రవీందర్‌రావు వెల్లడించారు.

# మందుల వార్షిక ఇండెంట్ లను పారదర్శకంగా పెట్టాలి.



▶▶జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్....

**ములుగు, నేటిధాత్రి:** మందుల కొరతను నివారించేందుకు.. మందుల వార్షిక ఇండెంట్ లను ఆస్పత్రిలోని అన్ని స్పెషలిస్ట్ విభాగాల సంబంధిత వైద్యులు ఫార్మసీ అధికారులు సంయుక్తంగా సమన్వయంగా అవసరమైన ఇండెంట్లను రూపొందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు బుధవారం ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర వైద్య మరియు మౌలిక సౌకర్యాల అభివృద్ధి సంస్థ (టి జి ఎం ఎస్ ఐ డి ) సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ అధికారులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆసుపత్రికి చెందిన అన్ని స్పెషలిస్ట్ విభాగాధిపతులు అసోసియేట్ ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఫార్మసీ విభాగం అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులు సర్జికల్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మందుల కొరత నివారించేందుకు సెంట్రల్ మెడిసిన్ స్టోర్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయంగా మందుల కొరత రాకుండా చూసుకోవాలన్నారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలకు చెందిన వైద్యులందరూ సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ద్వారా సరఫరా అవుతున్న మందులు సర్జికల్స్ ఆసుపత్రి అవసరాల మేరకు వినియోగం ఆధారంగా ఎప్పటికప్పుడు మందులను తెప్పించుకుంటూ మందుల కొరత రాకుండా రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పూర్వపు వరంగల్ సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ఇంచార్జ్ ఫార్మసీ ఆఫీసర్ ఉప్పు భాస్కరరావు మాట్లాడుతూ ఇకపై తరచూ ఆయా ఆసుపత్రుల సూపరింటెండెంట్ లతో వైద్యులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ మందుల కొరత నివారించవచ్చని అన్నారు సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ద్వారా ఆసుపత్రులకు సరఫరా చేస్తున్న 628 మందుల, 536 సర్జికల్స్ సంబంధించిన బుక్లెట్లను ఆస్పత్రిలోని అందరు వైద్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సి ఎం ఎస్ ద్వారా పంపిణీ అయ్యే పుస్తకాలను వైద్యులకు అందించారు. ఈ సమావేశంలో జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ బిక్షపతి రావు, తోపాటు డాక్టర్ రామ్మోహన్ డాక్టర్ ఉషారాణి,డాక్టర్ శ్రీకళ,డాక్టర్ లక్ష్మతి డాక్టర్ సుప్రియ డాక్టర్ అనూష ఫార్మసీ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, ములుగు జిల్లా సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ఫార్మసీ అధికారులు సమ్ములు, కే శ్రీనివాస్ సి ఎం ఎస్ సిబ్బంది పి రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సన్న రకాల వరి రైతులకు శుభవార్త.. సెప్టెంబర్ 10లోగా నమోదు తప్పనిసరి!

▶▶నమోదు చేసుకున్న రైతులకే క్వింటాల్‌కు రూ.500 బోనస్...



**మంచిర్యాల, నేటిధాత్రి:** సన్న రకాల వరి సాగు చేస్తున్న రైతులకు వ్యవసాయ శాఖ కీలక సూచనలు చేసింది.ప్రభుత్వం నిర్ణయించిన సన్న రకాల వరి విత్తనాలను సాగు చేస్తున్న రైతులు సెప్టెంబర్ 10, 2026లోగా సంబంధిత విత్తన విక్రయదారుల వద్ద తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించింది.నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ వర్తిస్తుందని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది.ప్రభుత్వం గుర్తించిన ఏడు సన్న రకాలు ప్రభుత్వం నిర్ణయించిన సన్న రకాలలో తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్ 15048),సాంబ మషూరి (బీపీటీ 5204), కేఎన్ఎం 1638, హెచ్ఎంటీ సోనా,జై శ్రీరామ్,డబ్ల్యూజీఎల్ 44, కేఎన్ఎం 7715 రకాలు ఉన్నాయి.ఈ ఏడు రకాల విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం,ఆధార్ కార్డు,విత్తన కొనుగోలు రసీదుతో సంబంధిత విత్తన విక్రయదారుడిని సంప్రదించి తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి.సొంత విత్తనాలకూ అవకాశం సొంత విత్తనాలు,ఇతర రైతుల వద్ద నుంచి పొందిన విత్తనాలు,పరిశోధనా కేంద్రాలు లేదా ప్రభుత్వం అనుమతించిన ఇతర వనరుల నుంచి విత్తనాలు పొందిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి రైతు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించి నమోదు చేయించుకోవాలి.గడువు దాటితే బోనస్ వర్తించదు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సెప్టెంబర్ 10లోగా తప్పనిసరిగా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ కోరింది.నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే బోనస్ ప్రయోజనం లభిస్తుందని అధికారులు తెలిపారు.

# కార్మికుల ఇచ్చిన హామీలను అమలు చేయాలి



సోమపంగు రాధాకృష్ణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి....

**నడిగూడెం, నేటిధాత్రి:** గ్రామపంచాయతీ కార్మికులు రెండో రోజు దీక్షలో ఎంపీడీవో ఆఫీస్ ముందు దీక్షను ఉద్దేశించి మాట్లాడుతున్న సోమపంగా రాధాకృష్ణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని పంచాయతీ కార్మికులను రెండవ పిఆర్సి లో గుర్తించాలని కార్మికులను పాత పద్ధతిలో అటెండర్ వాచ్మెన్ సీపర్స్ బిల్ కలెక్టర్ ఎలక్ట్రీషన్ పంప్ ఆపరేటర్ విధానాన్ని కొనసాగిస్తారని ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వారికి అకౌంట్లో జీతాలు వేయాలని అనారోగ్యం గురైన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలని మరణించిన కార్మికుల స్థానంలో కుటుంబ సభ్యులను తీసుకొని ఆన్లైన్ నమోదు చేయకుండా ఉంచిన వారి పేర్లను వెంటనే ఆన్లైన్ చేయాలని కొత్త సర్పంచ్ వచ్చిన తర్వాత కార్మికులను తొలగించడం జరిగింది . వారిని వెంటనే విధులకు తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్మికులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులానికి చెందినవారు కావున వారికి ఇందిరమ్మ ఇల్లు రాజకీయాల కతీతంగా సాంక్షన్ చేయాలని కార్మికులందరికీ గురు ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వం కార్మికుల హామీలు విస్మరిస్తే పెద్ద ఉద్యమం ద్వారా ప్రభుత్వాన్ని పోరాడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం జిల్లా నాయకులు మామిడి వెంకన్న మండల అధ్యక్షుడు ఎస్కే సుభాని జిల్లా కమిటీ సభ్యులు చెమట నాగరాజు సూర్యనారాయణ వెంకట్ రాములు గురవమ్మ సురేష్ అశోక్ తదితరులు కార్మికులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలకు చెక్ పెట్టాలి

బాలల హక్కుల పరిరక్షణకు గ్రామస్థుల కృషి అభినందనీయం

18 ఏళ్లలోపు బాలికల్లో 'జీరో ప్రెగ్నెన్సీ'.. అంకుశాపూర్‌కు ప్రశంసలు



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సిరిసిల్ల పర్యటనలో భాగంగా ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రి చందన పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. బాల్య వివాహం బతుకు ఆగం చేస్తుందని. బాల్య వివాహాల వల్ల బాలికల విద్య ఆరోగ్యం భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని. ప్రతి బాలికకు విద్య రక్షణ సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత. తల్లిదండ్రులు బాధ్యత అని. తెలియజేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం అంకుసా పూర్ గ్రామంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టి బాలల హక్కులను కాపాడేందుకు గ్రామస్తులు చేస్తున్న కృషి అభినందనీయమని తెలియజేస్తూ. 260 గ్రామపంచాయతీలను మిగతా . చైల్డ్ పెండ్లి విలేజ్/చైల్డ్ ఫ్రెండ్లీ మున్సిపాలిటీ తీర్చిదిద్దాలని జిల్లా సంక్షేమ అధికారికి బాలల హక్కుల మిషన్ విభాగానికి జిల్లా యంత్రాగానికి సూచిస్తూ. రాజన్న సిరిసిల్ల జిల్లాను చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్ద దిశగా గౌరవ జిల్లా కలెక్టర్ చేపడుతున్న చర్యలు చైర్పర్సన్ చందన గారు కొనియాడారు. అలాగే బాలల హక్కులు సమాజంలో జరుగుతున్న వివిధ రకాలైన మోసాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ . అలాగే పిల్లల తల్లిదండ్రులు బాల్య వివాహాలు చేసి పిల్లల భవిష్యత్తు పాడు చేయవద్దని. పిల్లలకు బాల్యంలో చదువు ముఖ్యమని పెద్దలు తల్లిదండ్రులు సాధ్యమైనంత మట్టుకు చదివించేబాధ్యత తీసుకోవాలని. పిల్లలకు చదివే తొలి అడుగు అని తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే అదే గొప్ప వరమని తెలియజేస్తూ మెడికల్ డిపార్ట్మెంట్తో క్రాస్ వెరిఫికేషన్ చేయడం జరిగిందని 18 ఏళ్లలో బాలికల్లో జీరో ప్రెగ్నెన్సీ రేటు నమోదు అయినదని గ్రామంలో జీరో డ్రాప్ అవుట్ గా నమోదు అయినదని. తెలియజేస్తూఅంకుశాపూర్ గ్రామానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరణ పత్రం కమిషనర్ చేతుల మీదుగా అవార్డు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో. గ్రామ పంచాయితీ పాలకవర్గం రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం. జిల్లా పంచాయతీ అధికారి జయశీల. చైతు వెల్ఫర్ కమిటీ చైర్పర్సన్ అంజయ్య. రెవెన్యూ డివిజన్ అధికారి డి శ్రీధర్ బాబు. డీఎస్పీ నాగేంద్ర చారి. ఎంపీడీవో తాసిల్దార్ ఎంఈఓ ఇతర ప్రభుత్వ పలు శాఖలకు చెందిన అధికారులు. ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అపెండిక్స్‌లో భారీ కణితి.. లాపరోస్కోపీతో విజయవంతంగా తొలగింపు

▶▶15ఐ8 సెం.మీ. మ్యూసినస్ ట్యూమర్‌కు మెడికవర్ వైద్యుల అరుదైన చికిత్స



**బెంగళూరు, నేటిధాత్రి:** కడుపునొప్పి, మలబద్ధకంతో బాధపడుతున్న 50 ఏళ్ల వ్యక్తికి బెంగళూరులోని హూడి మెడికవర్ ఆసుపత్రి వైద్యులు అపెండిక్స్‌లో ఏర్పడిన భారీ మ్యూసినస్ కణితిని లాపరోస్కోపిక్ శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా తొలగించారు. సుమారు 15ఐ8 సెం.మీ. పరిమాణంలో ఉన్న కణితిని గుర్తించి, అవసరమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. రోగి దాదాపు నెలన్నరగా కడుపు అంతటా నొప్పి, మలబద్ధకంతో బాధపడుతున్నాడు. పరీక్షల్లో భాగంగా నిర్వహించిన సీటీ స్కాన్‌లో కడుపు కుడివైపు, కుడి ఇలియాక్ ఫోసాలో అపెండిక్స్ నుంచి కణితి ఏర్పడినట్లు గుర్తించారు. శస్త్రచికిత్సలో అపెండిక్స్ నుంచి ఏర్పడిన 15ఐ8 సెం.మీ. కణితిని గుర్తించిన వైద్యులు.. పెరిటోనియం, ఇతర ఉదర అవయవాలు సాధారణంగానే ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం లాపరోస్కోపిక్ రాడికల్ రైట్ హెమికోలెక్టమీతో పాటు ఎండ్-టు-సైడ్ ఇలియో-కోలిక్ అనస్టమోసిస్ నిర్వహించారు. కణితితో పాటు ప్రభావిత పేగు భాగాన్ని తొలగించి, పేగు అనుసంధానాన్ని పునర్నిర్మించారు. మెడికవర్ ఆసుపత్రి సీనియర్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, జీఐ ఆంకాలజిస్ట్ డాక్టర్ యమిని చిత్ర వి. ఆధ్వర్యంలో ఈ శస్త్రచికిత్స జరిగింది. శస్త్రచికిత్స సమయంలో గానీ, అనంతరం గానీ ఎలాంటి సమస్యలు తలెత్తలేదని వైద్యులు తెలిపారు. రోగి త్వరగా కోలుకుని ప్రస్తుతం సాధారణంగా తన దైనందిన జీవితాన్ని కొనసాగిస్తున్నాడు.

▶▶**సకాలంలో పరీక్షలు కీలకం....** అపెండిక్స్ కణితులు కొన్నిసార్లు సాధారణ కడుపునొప్పి, మలవిసర్జనలో ఇబ్బందులు వంటి లక్షణాలతో బయటపడతాయని డాక్టర్ రూపేష్ కళ్యాణ్ తెలిపారు. కారణం తెలియని కడుపునొప్పి, నిరంతర జీర్ణ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కేసులో సకాలంలో నిర్వహించిన పరీక్షల ద్వారా కణితిని గుర్తించి, అవసరమైన శస్త్రచికిత్సతో విజయవంతంగా చికిత్స అందించినట్లు పేర్కొన్నారు.

▶▶**"మూడు రోజుల్లోనే ఇంటికి"....** చికిత్స పొందిన శ్రీనివాస్ మాట్లాడుతూ.. గతంలో పలు ఆసుపత్రులను సంప్రదించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. మెడికవర్ ఆసుపత్రికి వచ్చిన తర్వాత వైద్యులు వ్యాధి గురించి స్పష్టంగా వివరించి, శస్త్రచికిత్సపై భరోసా కల్పించారని తెలిపారు. ఆపరేషన్ అనంతరం కేవలం మూడు రోజుల్లోనే ఇంటికి పంపించారని, ప్రస్తుతం మునుపటిలాగే సాధారణ జీవితం గడుపుతున్నందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

# శవ రాజకీయాలు.. విగ్రహ రాజకీయాలు మానుకోవాలి



▶▶కాంగ్రెస్ నాయకులు తోకల శ్రీనివాస్‌రెడ్డి,చుక్క రమేష్ గౌడ్...

**దుగ్గొండి, నేటిధాత్రి:** నర్సంపేట బంద్‌కు బీఆర్ఎస్ నాయకులు పిలుపునివ్వడాన్ని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా తప్పుబట్టారు. శవ రాజకీయాలు, విగ్రహ రాజకీయాలు మానుకోవాలని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్,సొసైటీ చైర్మన్ తోకల శ్రీనివాస్‌రెడ్డి,కాంగ్రెస్ దుగ్గొండి మండల అధ్యక్షుడు చుక్కా రమేష్ గౌడ్ సూచించారు. దుగ్గొండి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం విషయంలో బీఆర్ఎస్ నాయకులు రాజకీయాలు చేయడం సరికాదన్నారు. నర్సంపేటలో శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా కక్షసాధింపు, కవ్వింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని, ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి వ్యవహరించాల్సిందేనని స్పష్టం చేశారు. పెద్ది సుదర్శన్‌రెడ్డికి అత్యవసర వైద్యం అందించేందుకు ప్రభుత్వం గ్రీన్‌చానల్ ఏర్పాటు చేసి హైదరాబాద్‌కు తరలించిందని, అనంతరం ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు శవ, విగ్రహ రాజకీయాలను మానుకోవాలని చుక్కా రమేష్ హితవు పలికారు. నర్సంపేట నియోజకవర్గంలో దేవాదుల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను అడ్డుకోవద్దని కోరారు. రంగాయి చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేస్తే నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపూర్, చెన్నారావుపేట మండలాల రైతులకు సాగు, తాగునీటి సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. అభివృద్ధి పనులను అడ్డుకుంటూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు రాజేశ్వర్ రావు,కిరణ్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగారావు,బూర హేమచందర్ గౌడ్,పొగాకు వెంకటేశ్వర్లు గౌడ్,క్లస్టర్ ఇన్‌చార్జీలు, సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గం



**మహబూబాబాద్, నేటిధాత్రి:** మహబూబాబాద్ జిల్లా పోలీస్ అధికారుల సంఘం 2026 ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఎస్. చంద్రశేఖర్‌తో పాటు నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.నూతన అధ్యక్షుడు ఎస్. చంద్రశేఖర్ ( ఏ ఆర్ పి సి 433),తో పాటు ఉపాధ్యక్షులు బి. సోములు( ఆర్ ఐ ఎం టి ఓ), బి. వెంకన్న( ఎస్ ఐ నర్సంపేట్) ,కార్యదర్శి జి. శేఖర్ ( ఆర్.ఎస్.ఐ ), సంయుక్త కార్యదర్శి బి. రామయ్య( ఏఆర్ పి సి 1094), ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. అనిల్ పి సి06, మహబూబాబాద్ టౌన్ పి ఎస్ , కోశాధికారి ఎల్. మంగీలాల్ ( పి సి78 డోర్నకల్ పిఎస్), కార్యవర్గ సభ్యులు లింగా స్వామి,సుప్రజ, సురేష్,నాగమణి,ఈ. సురేష్, యాకన్నా గౌడ్ ,ఎస్పీని కలిసి తమ పరిచయాన్ని చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికల నోడల్ అధికారిగా ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఎన్నికల పరిశీలకుడిగా ఇన్‌స్పెక్టర్ హతీరామ్, సీఐ వినయ్ ఎస్.ఐ దీపిక వ్యవహరించి, కార్యక్రమంలో పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం, సమన్వయం, క్రమశిక్షణతో కూడిన విధి నిర్వహణకు సంఘం మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.పోలీస్ సిబ్బంది సంక్షేమంతో పాటు శాఖలో సమన్వయాన్ని పెంపొందిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా పోలీస్ అధికారుల సంఘం సహకరించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# సీపీఎస్ రద్దు చేసి.. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

చలో హైదరాబాద్ బహిరంగ సభను విజయవంతం చేయాలి: ఆళ్ల రాజేందర్..



**జైపూర్, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల రాజేందర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఈ నెల 23న హైదరాబాద్‌లో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. జైపూర్ మండల కేంద్రంలో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆళ్ల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి,పదవీ విరమణ అనంతరం వృద్ధాప్యంలో సామాజిక భద్రతతో గౌరవప్రదమైన జీవితం గడిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండల విద్యాధికారి బి.శ్రీనివాస్,జైపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాస్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమరవాది లో ఘనంగా బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి శ్రీకారం.

▸▸రూ.5 లక్షల మున్సిపల్ నిధులతో నిర్మాణ పనులు ప్రారంభించిన మంత్రి వివేక్ వెంకటస్వామి.



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు అమరవాడి ప్రాంతంలో బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి శ్రీకారం చుట్టారు. మున్సిపల్ నిధులు రూ.5 లక్షలతో చేపడుతున్న ఈ నిర్మాణ పనులను బుధవారం మంత్రి ప్రారంభించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతో పాటు స్థానిక అవసరాలకు అనుగుణంగా ఘాట్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. క్యాతనపల్లి మున్సిపాలిటీలో గతంలో సరైన అభివృద్ధి పనులు జరగకపోవడంతో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని అన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు వివిధ వార్డుల్లో మార్నింగ్ వాక్ నిర్వహించానని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఇప్పటికే సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణం, ఐమాక్స్ లైట్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

▸▸**ఇంటింటికీ తాగునీరు అందించేందుకు అమృత్ 2.0 పనులు...** మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అమృత్ 2.0 పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించేలా పనులు కొనసాగుతున్నాయని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.

▸▸**బతుకమ్మ వేడుకలకు ప్రత్యేక వేదిక..** అమరవాది లో నిర్మించనున్న బతుకమ్మ ఘాట్‌తో స్థానిక మహిళలకు బతుకమ్మ పండుగ సమయంలో ప్రత్యేకంగా ఉపయోగపడే వేదిక అందుబాటులోకి రానుంది. పండుగ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ఘాట్ నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. మున్సిపల్ నిధులతో చేపడుతున్న ఈ పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతో రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రజలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఎమ్మార్వో సతీష్ కుమార్, క్యాతనపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత-శ్రీనివాస్, పుర కమీషనర్ మురళీ కృష్ణ,స్థానిక కౌన్సిలర్ దాముఖ శిరీష-రమేష్, కౌన్సిలర్లు భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్, అధికార ప్రతినిధి అబ్దుల్ అజీజ్, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, యాకుబ్ అలీ, స్థానిక నాయకులు బత్తుల వేణు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## "ఆర్ అండ్ బి రోడ్ల పక్కన ఊర్ల పేర్ల బోర్డులు ఎక్కడ?.. అధికారుల నిర్లక్ష్యంపై ప్రయాణికుల ఆగ్రహం"

▸▸కొండగట్టు పైకి, జగిత్యాల్ వెళ్లే దారి తెలియక ప్రయాణికుల ఇబ్బందులు



**జగిత్యాల /కొడిమ్యాల, నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా లోని రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బి) పరిధిలోని రహదారులపై ప్రయాణం చేసే ప్రయాణికులకు దారి తెలియక అవస్థలు తప్పడం లేదు. సూచిక బోర్డు ఉన్నచోట తీగలు, చెట్లు, గడ్డి, కప్పి ఊర్ల పేర్లు కనబడకుండా ఉన్నాయి. వాహనదారులు బోర్డు కనబడక ముందుకు వెళ్లి ఎవరినైనా అడిగి వెనుకకి అదే దారిన రావాల్సిన పరిస్థితి నెలకొంది అని వాహనదారులు తెలుపుతున్నారు. నిబంధనల ప్రకారం ప్రతీ ఊరికి నిర్దిష్ట దూరంలో,ఏ మలుపు వద్ద బోర్డులు ఉండాలనే స్పష్టత ఉన్నప్పటికీ, గ్రౌండ్ లెవెల్లో మాత్రం పరిస్థితులు వేరుగా ఉన్నాయి. కిలోమీటర్ల దూరం లెక్కలు పక్కన పెడితే, కనీసం ఊరి పేరు కూడా సరిగ్గా కనిపించని పరిస్థితి నెలకొంది.

▸▸రోడ్డు మార్గంలో ప్రయాణించే వారికి దిశ నిర్దేశం చేయడానికి గ్రామానికి 2 కిలోమీటర్ల ముందే సూచికగా ఒక బోర్డు ఉండాలి.

▸▸సరిగ్గా గ్రామం ప్రారంభమయ్యే సరిహద్దు వద్ద ( గ్రామ పరిధి) మరో ప్రధాన బోర్డును ఏర్పాటు చేయాలి.


▸▸ప్రమాదాలు జరగకుండా, రాత్రి వేళల్లో కూడా స్పష్టంగా కనిపించేలా రిఫ్లెక్టర్ బోర్డులు ఉండాలి.

▸▸కానీ చాలా చోట్ల ఈ నిబంధనలు గాలికి వదిలేశారనే వాదనలు, ప్రయాణికుల, ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి.



రాత్రి వేళల్లో, మధ్యాహ్నం, కొండగట్టుకు, వేములవాడ, జగిత్యాల్, ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు, దారి తెలియక తికమక పడుతున్నారు. ప్రయాణికుల ఆవేదన ఏ ఊరు ఎంత దూరంలో ఉందో తెలియక కిలోమీటర్లు అదనంగా వెళ్లాల్సి వస్తోంది. రోడ్డు పక్కన ఉన్న చెట్లు పెరిగి బోర్డులను కప్పేస్తున్నాయి. అని వాహనదారులు వాపోతున్నారు. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఇప్పటికైనా స్పందించి, ప్రతి రోడ్డు పక్కన నిబంధనల ప్రకారం ఊర్ల పేర్లు, కిలోమీటర్ల దూరం తెలిపే బోర్డులను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని, ప్రజలు కోరుతున్నారు. స్థానిక సర్పంచ్ సూచిక బోర్డుపైన చెట్ల తీగలను,వెంటనే తొలగించాలని వాహనదారులు, ప్రజలు, కోరుతున్నారు

## ఇచ్చిన మాట ప్రకారం ఆడకూతురు పెళ్లికి నగదు అందజేత.



**తంగళ్ళపల్లి,నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో ఆడబిడ్డ పెళ్లికి 5016. రూపాయల నగదును అందజేసిన మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బస్వాపూర్ గ్రామ సర్పంచ్ పూర్మాని రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఆడబిడ్డ పెళ్లికి తన వంతు సహాయ సహకారం అందిస్తానని హామీ ఇచ్చి నెరవేర్చుతూ ఈరోజు గడ్డం భూమయ్య కూతురు గడ్డం అఖిల పెళ్లి సందర్భంగా పెళ్లికూతురు కుటుంబ సభ్యులకు 5016 రూపాయల నగదును అందించడం జరిగిందని తెలియజేస్తూ. ఆడబిడ్డ పెళ్లికి తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. ఎందుకు గాను కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు మెంబర్స్ గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మేగోర్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి పరీక్షల శిబిరం..



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ అల్గోల్ గ్రామంలో మేగోర్ కంటి ఆసుపత్రి సహకారంతో గ్రామ సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సంక్షేమ శిబిరంలో స్థానిక ప్రజలు పాల్గొని తమ కళ్లను పరీక్షించుకున్నారు. ఈ శిబిరంలో, కంటి శుక్లాలు లేదా దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించిన వారిని నిపుణులైన వైద్యుల బృందం ప్రత్యేకంగా పరీక్షించి. శస్త్రచికిత్స అవసరమైన రోగులకు, మేగోర్ కంటి ఆసుపత్రిలో గ్రామ సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, ఉచిత చికిత్స శస్త్రచికిత్సను అందిస్తున్నారు. గ్రామ సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, నాయకత్వంలో జరుగుతున్న ఇటువంటి వైద్య శిబిరాలు ప్రజలకు సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, పేద నిరుపేదలకు ఆశాకిరణంగా నిలుస్తున్నాయని శిబిరంలో పాల్గొన్నవారు తెలిపారు. ప్రజలు వారి సేవలను ప్రశంసించి, వారికి తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

## ప్రజారోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష సమావేశం

▸▸నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్



**మహబూబాబాద్, నేటిధాత్రి:** బుధవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆధ్వర్యంలో వైద్యాధికారులు, , మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జిల్లాలో ప్రజారోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ గర్భిణీల ఏ ఎన్ సి రిజిస్ట్రేషన్‌ను వంద శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నివారించగల అబార్షన్లు జరగకుండా అవసరమైన అవగాహన, వైద్య సేవలు మరియు పర్యవేక్షణ చేపట్టాలని, 14--15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్‌ను వంద శాతం అందించేలా చర్యలు తీసుకోవాలని ఈ కార్యక్రమాన్ని విద్యాశాఖ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు చేపట్టి, వ్యాధుల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఫైలేరియా బాధితులు అర్హత మేరకు పెన్షన్‌కు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించి, అవసరమైన సహాయాన్ని అందించాలని అన్నారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ స్క్రీనింగ్‌ను వంద శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కేంద్రాల్లో నిర్ణీత సమయపాలన పాటిస్తూ, ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. ప్రమీలారావు, డా. సుధీర్‌రెడ్డి, ప్రోగ్రామ్ అధికారులు శివ, అర్జున్, ప్రాథమిక వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌కేపీ ఓసీపీ ఫేజ్-2కు పరిహార అటవీ పెంపకానికి స్థల పరిశీలన

▸▸366.4198 హెక్టార్ల భూమిని పరిశీలించిన అటవీ శాఖ అధికారులు...



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** మందమర్రి ఏరియాలోనీ ప్రతిపాదిత రామకృష్ణాపూర్ ఉపరితల గని (ఆర్‌కేపీ ఓసీపీ) ఫేజ్-2 కోసం సేకరించనున్న అటవీ భూమికి బదులుగా సమాన విస్తీర్ణంలో పరిహార అటవీ పెంపకం చేపట్టేందుకు ప్రతిపాదించిన భూమిని అటవీ శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. కవాత్ టైగర్ రిజర్వ్ సర్కిల్ మంచిర్యాల ఫీల్డ్ డైరెక్టర్, అటవీ సంరక్షణాధికారి ఎస్. శాంతారామ్, ఐఎఫ్ఎస్, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిసాన్ జాధవ్, ఐఎఫ్ఎస్, ఎఫ్‌డీవో సర్వేశ్వర్, ఎఫ్ఆర్ఓ రత్నాకర్ తదితర అటవీ శాఖ అధికారులు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఆధ్వర్యంలో స్థలాన్ని సంయుక్తంగా పరిశీలించారు. పరిహార అటవీ పెంపకానికి కేకేఓసీపీ పరిధిలో సింగరేణి సంస్థ సేకరించిన డంప్ భూమిని ప్రతిపాదించారు. మొత్తం 366.4198 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఈ భూమి భౌగోళిక పరిస్థితులు, మట్టి నాణ్యత, నీటి లభ్యత, రవాణా సౌకర్యాలు, భవిష్యత్‌లో అటవీ అభివృద్ధికి ఉన్న అవకాశాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం భూమి అనుకూలతపై అటవీ శాఖ అధికారులు తమ సాంకేతిక అభిప్రాయాలను వెల్లడించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, పర్యావరణ నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాలను పాటిస్తూ తదుపరి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. గనుల విస్తరణతో పాటు పర్యావరణ పరిరక్షణకు సింగరేణి సంస్థ సమాన ప్రాధాన్యం ఇస్తుందని అధికారులు తెలిపారు. చట్టపరమైన అన్ని అనుమతులు పొందిన అనంతరం మాత్రమే సంబంధిత పనులను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, కేకేఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, డీజీఎం సర్వే అధికారి దేశాయ్, ఫారెస్ట్ అధికారి నవీన్, ఎస్టేట్ ఆఫీసర్ నవనీత, ఎన్విరాన్‌మెంట్ అధికారి వెంకట్ రెడ్డి, కేకేఓసీపీ మేనేజర్ రామరాజు, జూనియర్ సర్వే అధికారి నరేష్‌తో పాటు సింగరేణి, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నూనె మిల్లులో ప్రమాదం.. మహిళ చేయికి తీవ్ర గాయాలు



**నల్లబెల్లి, నేటిధాత్రి:** నల్లబెల్లి మండల కేంద్రంలోని ఓ నూనె మిల్లులో జరిగిన ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. రంగాపురం గ్రామానికి చెందిన కందగట్ల కవిత వృత్తిరీత్యా రంగాపురం మహిళా బ్యాంకులో సీఏగా పనిచేస్తున్నారు. గృహ అవసరాల నిమిత్తం నూనె పట్టించేందుకు నల్లబెల్లిలోని నూనె మిల్లుకు వెళ్లారు. నూనె గింజలను యంత్రంలో వేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కవిత చేయి యంత్రంలోని పళ్లచక్రాల మధ్య ఇరుక్కుపోయింది. యంత్రం తిరుగుతుండటంతో చేయి నలిగి ఎముకలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితురాలి ఆర్తనాదాలు విన్న మిల్లు సిబ్బంది, స్థానికులు వెంటనే విద్యుత్ సరఫరాను



నిలిపివేశారు. అనంతరం యంత్ర భాగాలను సడలించి ఆమె చేయిని బయటకు తీశారు. తీవ్ర రక్తస్రావంతో ఉన్న కవితకు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

## జల్ జీవన్ మిషన్...మొక్కల పంపిణీ కార్యక్రమం మొగుళ్లపల్లిలో

▸▸పాల్గొన్న సర్పంచ్ చాట్ల విజయ రవీందర్...




**మొగుళ్లపల్లి నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మిషన్ భగీరథ - జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని మొగుళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మొక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. "ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు" అనే లక్ష్యంతో చేపట్టిన ఈ జలజీవన్ ఉత్సవంలో భాగంగా వనవృక్షం లి కింద గ్రామస్తులకు మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ లి, లిగ్రామ సెక్రెటరీ మరియు వార్డు సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ మాట్లాడుతూ, "మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చి శుద్ధి చేసిన తాగునీటిని అందిస్తున్నాము. ప్రభుత్వం అందిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడాలి. అదేవిధంగా మన గ్రామాన్ని పచ్చగా, పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలి" అని పిలుపునిచ్చారు. గ్రామ సెక్రెటరీ నరేష్ మాట్లాడుతూ గ్రామంలో జల్ జీవన్ మిషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే 100% ఇళ్లకు నల్లా కనెక్షన్లు పూర్తి చేసి నీటి సరఫరా ప్రారంభిస్తామని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే గ్రామపంచాయతీని సంప్రదించాలని సూచించారు. వార్డ్ సభ్యులు లి మాట్లాడుతూ నేడు పంపిణీ చేసిన మొక్కలను ఇంటి ఆవరణల్లో నాటి వాటిని బాధ్యతగా పెంచాలని, భావి తరాలకు మంచి వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, సంఘ మహిళలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అధికారులు గ్రామంలోని నీటి ట్యాంక్ మరియు పైప్ లైన్ పనులను పరిశీలించారు. ఈ మొక్కల పంపిణీ కార్యక్రమం గ్రామంలో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించింది.

## కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్యకు నిదర్శనం

▸▸అమీన్ పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి.

▸▸ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపే హక్కు లేదా..?

▸▸వైఫల్యాలు బయటపడతాయనే భయం...



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ అగ్రనేత తన్నీరు హరీశ్ రావు, ఇతర బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా హౌస్ అరెస్టు చేయడాన్ని అమీన్ పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తీవ్రంగా ఖండించారు. సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రిని సందర్శించి అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులను, మౌలిక వసతుల లేమిని ప్రజలకు వివరించడానికి వెళ్తున్న ప్రతిపక్ష నేతలను ముందస్తుగా నిరోధించడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్యకు నిదర్శనమన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని, అయితే కాంగ్రెస్ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ వాతావరణం నెలకొందని, పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆస్పత్రుల్లో వైద్య సేవల డొల్లతనం, ప్రభుత్వ వైఫల్యాలు ఎక్కడ బయటపడతాయోనన్న భయంతోనే హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ వంటి సీనియర్ నేతలను కోకాపేట్‌లోని నివాసాల వద్ద భారీగా పోలీసులను మోహరించి నిర్బంధించారని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాడే బీఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్టులతో అడ్డుకోలేరని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్బంధ విధానాలకు వ్యతిరేకంగా తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని తుమ్మల స్పష్టం చేశారు.

## భూములను లాక్కునే కుట్ర



▸▸పైసా పైసా కూడబెట్టిన సొమ్ము కాంగ్రెస్ ఖాతాలోకి..

▸▸తప్పు రేవంత్ సర్కార్ చేసి.. అధికారులపై నిందలా..?

▸▸22ఏ నిషేధిత జాబితా ఉచ్చులో పేదల ఆస్తులు...

▸▸తెలంగాణ భవన్‌కు పోటెత్తిన అమీన్ పూర్ బాధితులు,...

▸▸బాధితుల కోసం తెలంగాణ భవన్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్న బీఆర్ఎస్...

**పాటన్‌చేరు, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 22ఏ నిషేధిత భూముల జాబితా ల్యాండ్ వివాదం తీవ్ర రూపం దాల్చింది. అమీన్ పూర్ మున్సిపాలిటీకి చెందిన వందలాది మంది బాధితులు మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భారీ ఎత్తున తెలంగాణ భవన్‌కు తరలివచ్చారు. దశాబ్దాలుగా నివాసముంటున్న ఇండ్లు, ప్లాట్లు రాత్రికి రాత్రే 22ఏ నిషిద్ధ జాబితాలోకి చేరడంతో తాము తీవ్రంగా నష్టపోయామని, తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక గోడు వెళ్లబోసుకున్నారు. పిల్లల చదువులు, బిడ్డల పెళ్లిళ్లు లేదా అత్యవసర వైద్య ఖర్చుల కోసం పైసా పైసా కూడబెట్టి కొనుగోలు చేసిన స్థలాలు, కట్టుకున్న ఇండ్లు ఇప్పుడు దేనికీ పనికిరాకుండా పోయాయని బాధితులు వాపోయారు. అమ్ముదానికి, తాకట్టు పెట్టడానికి వీల్లేకుండా సర్కార్ ఆంక్షలు విధించిందని మండిపడ్డారు. పరిపాలనాపరమైన తప్పులు ప్రభుత్వం చేస్తూ, రాజకీయ ప్రయోజనాల కోసం భూములను నిషేధిత జాబితాలో చేర్చి, చివరికి ఆ నిందను అధికారులపై తోసేసేందుకు కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నిస్తోందని తీవ్రంగా విమర్శించారు. సాధారణ పేద, మధ్యతరగతి కుటుంబాల భూములను రకరకాల నిబంధనల పేరుతో గద్దల్లా తన్నుకుపోయేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని అమీన్ పూర్ బాధితులు ఆరోపించారు. బాధ్యులకు అండగా బీఆర్ఎస్..బాధిత ప్రజలకు తెలంగాణ భవన్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, 22ఏ పేరుతో పేదల పొట్టకొట్టే కాంగ్రెస్ నిర్ణయాలపై అసెంబ్లీలోనూ, క్షేత్రస్థాయిలోనూ పోరాటం చేస్తామని బీఆర్ఎస్ నాయకత్వం స్పష్టం చేసింది. అమీన్ పూర్ వంటి శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రాంతాల్లో ఇటువంటి నిషేధాలు విధించడం వల్ల వేలాది కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ప్రభుత్వం తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, నిజమైన ప్రైవేట్ భూ యజమానులకు 22ఏ జాబితా నుంచి విముక్తి కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కస్టమర్లకు నాణ్యమైన సర్వీస్ అందించాలి



▸▸మాజీమంత్రి హరీశ్ రావు...

▸▸అమీన్‌పూర్‌లో రుద్ర విల్లాస్ టీ పాయింట్ ప్రారంభం...

**పాటన్‌చేరు, నేటిధాత్రి:** అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలోని సుల్తాన్ పూర్ మెడికల్ డివైస్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రుద్ర విల్లాస్ టీ పాయింట్‌ను మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కస్టమర్లకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన సర్వీస్‌ను అందించి, వారి అభిమానాన్ని పొందుతూ వ్యాపారాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్వాహకులకు ఆకాంక్షించారు. అనంతరం హోటల్ నిర్వాహకులు ముఖ్య అతిథిగా విచ్చేసిన హరీష్ రావును ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, హోటల్ నిర్వాహకులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యపై ఖర్చు.. విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి



▸▸ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి గడ్డం వివేకానంద....

**మంచిర్యాల, నేటిధాత్రి:** విద్యారంగంపై ప్రభుత్వం చేస్తున్న వ్యయం విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి వంటిదని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు-భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం చెన్నూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి, విద్యా, ఉపాధి కార్యక్రమాలను పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తదితరులతో కలిసి ప్రారంభించారు. కోటపల్లి మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో రూ.50 లక్షల కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో మరుగుదొడ్లు, స్నానపు గదులు, మరమ్మతుల పనులకు శంకుస్థాపన చేశారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. చెన్నూర్‌లోని మహిళా శక్తి భవన్‌లో కాకా వెంకటస్వామి ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రాల ద్వారా వృత్తి విద్యా కోర్సులు, విదేశీ ఉపాధి అవకాశాలకు అవసరమైన జర్మన్, జపనీస్ భాషల్లో శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ. 1.25 కోట్ల కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు, రూ. 20 లక్షల కమ్యూనిటీ బడ్జెట్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తును ప్రారంభించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి, ఎంపీ సూచించారు. మందమర్రిలో కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి, ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకాలకు అభ్యర్థులకు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణ కేంద్రాలను మరింత విస్తరిస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ విద్య, వైద్య, ఉపాధి రంగాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత ఉచిత శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# రోజూ ఖర్జూరం తింటే జరిగేదేంటి?



ఖర్జూరాన్ని సహజంగా డ్రై ఫ్రూట్స్ లో భాగంగా తీసుకుంటారు. తీపి రుచిని కలిగిన కారణంగా దీన్ని తినడానికి అందరూ ఇష్టపడతారు. వీటిలో పోషకాలు, ఫైబర్, విటమిన్లు పుష్కలంగా ఉన్న కారణంగా బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తాయి. అయితే ఖర్జూరాలను అప్పుడప్పుడు తినడమే తప్ప రోజూ తినేవారు తక్కువగానే ఉంటారు. ప్రతిరోజూ ఖర్జూరాలను తినడం వల్ల కింది ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయి.

### పోషకాలకు పవర్ హౌస్..

ఖర్జూరాలలో విటమిన్–బి, కె సమృద్ధిగా ఉంటాయి. పొటాషియం, మెగ్నీషియం, రాగి వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఫైబర్‌తో సహా బోలెడు పోషకాలు ఇందులో ఉంటాయి. ఖర్జూరాలను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి కావలసిన పోషకాలను సులువుగా భర్తీ చేయవచ్చు.

### ఎనర్జీ బూస్టర్..

ఖర్జూరాలు గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్‌లతో సహా వివిధ చక్కెరలతో నిండి ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని ఇస్తాయి. పగటిపూట తక్షణ శక్తి అవసరమయ్యే వ్యక్తులకు ప్రాసెస్ చేయబడిన ఆహారాలకంటే ఖర్జూరాలు ది బెస్ట్ ఎంపిక. ఖర్జూరాలలోని సహజ చక్కెరలు ఫైబర్‌తో కలిసి ఉంటాయి, ఇది చక్కెర గ్రహించే సామర్థ్యాన్ని నియంత్రిస్తుంది. శరీరంలో అకస్మాత్తుగా చక్కెర స్థాయి పెరగడం, తగ్గడం జరగదు.

### ఎముకల ఆరోగ్యం..

ఖర్జూరంలో భాస్వరం, మెగ్నీషియం, కాల్షియం ఉంటాయి, ఇవన్నీ ఎముకల ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఖర్జూరాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బలమైన, ఆరోగ్యకరమైన ఎముకలు ఏర్పడటమే కాకుండా బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది..

ఫైబర్ కంటెంట్ మెరుగ్గా ఉన్న కారణంగా జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ప్రేగు కదలికలను చురుగ్గా ఉంచడం ద్వారా మలబద్ధకాన్ని నివారించడంలోనూ, ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోటాకు మద్దతు ఇవ్వడంలోనూ సహాయపడుతుంది. వీటిని రోజూ తింటే పోషకాల గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది. శరీరంలో వ్యర్థాలు తొలగిస్తుంది.

### యాంటీఆక్సిడెంట్ పవర్‌హౌస్..

శరీర కణాలకు నష్టం చేకూర్చే ఫ్రీ రాడికల్స్ తో పోరాడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఖర్జూరంలో ఉంటాయి. ఇవి గుండె జబ్బులు, క్యాన్సర్, అల్జీమర్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

### గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది..

ఖర్జూరాలలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఈ కారణంగా రక్తపోటును నియంత్రించడంలో ఇవి సహాయపడతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పొటాషియం రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచి రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

కృత్రిమ చక్కెరలకు ప్రత్యామ్నాయం..

సహజ చక్కెరలు కలిగి ఉన్న కారణంగా ఖర్జూరాలు శుద్ధి చేసిన చక్కెరలకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయి. ఖర్జూరంలోని సహజ చక్కెరలు ఫైబర్‌తో కలిసి ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా నియంత్రిస్తాయి. కృత్రిమ చక్కెరలకు బదులుగా వివిధ తీపి ఆహారాల తయారీలో ఖర్జూరాలను ఉపయోగించవచ్చు.

(గమనిక: ఇది ఆరోగ్య నిపుణులు, వైద్యులు పలుచోట్ల పేర్కొన్న అంశాల ఆధారంగా రూపొందించబడిన కథనం. ఆరోగ్యం గురించి ఏవైనా సందేహాలుంటే వైద్యులను సంప్రదించడంల మంచిది.


# 2024లో అత్యుత్తమ ఆహారం ఇదే..!



గ్రీస్, ఇటలీ, క్రొయేషియా, టర్కీ, స్పెయిన్, మొరాకో సహా మధ్యతరహా ప్రాంత వాసులు అనుసరించే ఆహార పద్ధతులు ఎంతో ఆరోగ్యకరంగా, పోషకాల గనిగా రుచికరంగా ఉంటాయనే పేరుంది. అందుకే వరుసగా ఏడోసారి మద్యధరా తరహా ఆహారం 2024లో అత్యంత ఆరోగ్యకరమైన ఆహారంగా నిపుణుల ప్యానెల్ ఏడో సారి ఎంపిక చేసిందని యూఎస్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్ వెల్లడించింది.

మద్యధరా ప్రాంతంలో భిన్న ఆహారాలను ప్రజలు తీసుకుంటుండగా ప్రధానంగా హెూల్ గ్రెయిన్స్, బీన్స్, నట్స్, ఎక్స్ట్రా వర్జిన్ ఆయిల్ నుంచి చేసే అసంతృప్త కొవ్వులు, సీఫడ్ వంటి ఆహారాన్ని అధికంగా తీసుకుంటారు. మొక్కల ఆధారిత ఆహారాన్ని ఎక్కువగా వినియోగిస్తారు. మద్యధరా తరహా ఆహారంతో హృద్రోగ ముప్పు, టైప్ 2 మధుమేహ ముప్పు తగ్గి జీవన ప్రమాణాలను మెరుగుపరిచి దీర్ఘాయువు సాధ్యమవుతుందని పలు అధ్యయనాలు వెల్లడించాయి. మద్యధరా తరహా ఆహారంలో ప్లేట్‌లో పలు రకాల ఆహార పదార్థాలను వడ్డించి ఆరగిస్తారు. వారానికి రెండుసార్లు సీఫుడ్ తీసుకుంటారు. పౌల్ట్రీ, ఎగ్స్, వెన్న, యోగర్ట్ మితంగా తీసుకుంటారు. రెడ్ మీట్, స్వీట్లు అరుదుగా తింటారు. అప్పుడప్పుడూ రెడ్ వైన్ తీసుకుంటారు. సోడియం, షుగర్, ప్రాసెస్డ్ ఆహార పదార్థాలను బాగా తగ్గించి పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులను అధికంగా తీసుకుంటారు.

# వాకింగ్ చేస్తున్నారా .. ఈ 5 తప్పులు చేయకండి..!



వాకింగ్ చాలా సులువుగా ఎవరైనా చేయగలిగే వ్యాయామం. దీన్ని కార్డియో వ్యాయామాలలో ఒకటిగా పరిగణిస్తారు. దీర్ఘకాలం వాకింగ్ చేసేవారిలో అధిక బరువు, రక్తపోటు నియంత్రణలో ఉంటాయి. గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. కానీ చాలామందికి వాకింగ్ రూల్స్ తెలియవు. నడుస్తున్నాం కదా.. ఆరోగ్యంగా ఉంటాంలే అనే అపోహలో ఉంటారు. కానీ వాకింగ్ చేసే చాలామందికి తెలియని విషయాలున్నాయి. తమకు తెలియకుండానే 5 పొరపాట్లు చేస్తుంటారు. వీటి కారణంగా చాలా నష్టాలు కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇంతకీ వాకింగ్ చేసేటప్పుడు చేయకూడని పొరపాట్లేమిటో తెలుసుకుంటే..

### నడిచే స్థలం.. సమయం

వాకింగ్ కు మంచి స్థలం, సమయం ముఖ్యం. పార్క్ లు, ఇంటి బయట తోట, పచ్చని వాతావరణం, సహజ కాంతి ఉండే ప్రదేశాలలో వాకింగ్ చెయ్యాలి. నగరాల్లో నివసించేవారు సూర్యుడు ఉదయించాక వాకింగ్ చేయడం మంచిది. 7గంటల లోపు వాతావరణంలో కాలుష్యం స్థాయిలు ఎక్కువ ఉంటాయట.

### సౌకర్యం

వాకింగ్ షూస్, దుస్తుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. బరువు లేని షూస్, నడవడానికి సౌకర్యవంతమైన దుస్తులు ఎంపిక చేసుకోవాలి. కాళ్లకు సపోర్ట్ గా, అరికాళ్లు వంగడానికి సౌకర్యవంతంగా ఉన్న షూస్ ఎంచుకోవాలి.

### వాకింగ్ ముందు.. తరువాత..

నేరుగా వాకింగ్ కు వెళ్లకూడదు. నడకకు 15–20 నిమిషాల ముందు నీరు త్రాగాలి. నడుస్తూ నీళ్లు తాగకూడదు. దీనివల్ల శరీరంలో నీరు, లవణాల బ్యాలెన్స్ తప్పుతుంది. నడకకు ముందు వార్మప్, నడిచిన తరువాత వార్మొట్ కావాలి. శరీరాన్ని రిలాక్స్ చేసుకోవాలి. దీనివల్ల కండరాల నొప్పులు, ఎముకల సమస్యలు నివారించవచ్చు.

### ఎలా నడవాలంటే..

సరైన భంగిమలో నడవకపోతే మోకాళ్లు, చీలమండల నొప్పులు సులభంగా వస్తాయి. వెన్ను నిటారుగా, గడ్డంపైకి లేపి స్ట్రైట్ గా నడవాలి. భుజాలు వంచి ఎప్పుడూ నడవకూడదు. ఇలా చేస్తే ఊపిరితిత్తులలో గాలి ప్రవాహం మందగిస్తుంది. ఇది వాకింగ్ చేసేటప్పుడు తొందరగా అలసిపోయేలా చేస్తుంది.

### వేగం

వేగంగా వాకింగ్ చేసేటప్పుడు చిన్నచిన్న అంగలు వేస్తూ వేగంగా నడవాలి. అదే మెల్లిగా వాకింగ్ చేసేటప్పుడు పెద్ద అంగలు వేస్తూ నడిచినా ఏమీ కాదు. లేకపోతే మోకాళ్ల మీద ప్రభావం పడి సమస్యలు వస్తాయి.

(గమనిక: ఇది ఫిట్నెస్ నిపుణులు, వైద్యులు పలుచోట్ల పేర్కొన్న కథనాల ఆధారంగా రూపొందించబడిన కథనం. ఆరోగ్య సమస్యలేమైనా ఉంటే వైద్యులను సంప్రదించడం మంచిది





# సెలబ్రిటీలు ఫాలో అయ్యే ట్రిక్ ఇది

## భోజనం తరువాత ఈ ఒక్క పని చేస్తే..!

సెలబ్రిటీలను చూసినప్పుడల్లా వారి శరీర సౌష్టవం విషయంలో ఆశ్చర్యపోతుంటాం. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో ఇది మరికాస్త ఎక్కువగానే ఉంటుంది. అసలు వారు ఏమైనా తింటారా? లేదా? అలా సన్నగా నాజూగ్గా ఎలా ఉంటారో అనే సందేహం కూడా వస్తుంది. సెలబ్రిటీలు కూడా తమకు ఇష్టమైన ఆహారాన్ని ఆస్వాదిస్తారు. కానీ తమ శరీరంలో కొవ్వు పెరగకుండా ఉండటానికి, ఆహారం జీర్ణం కావడానికి, ఇతర ఉదర సంబంధ సమస్యలు రాకుండా ఉండటానికి ఫిట్ నెస్ ట్రైనర్ సహాయం తీసుకుంటారు. అలియా భట్, కరీనా కపూర్, దీపికా పదుకొణె, అనన్య పాండే మొదలైన బాలీవుడ్ భామలకు ఫిట్ నెస్ ట్రైనర్ గా పనిచేసిన అన్షుక పర్వాణి ఓ ట్రిక్ షేర్ చేశారు. దీని గురించి పూర్తిగా తెలుసుకుంటే..

సెలబ్రిటీలు తమ శరీర సౌష్టవం పట్ల చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. ఒళ్లు పెరగకుండా ఉండటానికి ఫిట్నెస్ ట్రైనర్ల సహాయంతో ఎప్పటిప్పుడు కేలరీలను బర్న్ చేస్తుంటారు. ప్రముఖ సెలబ్రిటీలకు ఫిట్నెస్ ట్రైనర్ గా పనిచేసిన అన్షుక పర్వాణి భోజనం తరువాత చేసే అద్భుతమైన యోగా ఆసనం గురించి ఇన్స్టాగ్రామ్ లో వివరించారు. బోజనం తరువాత వజ్రాసనం వేయడం వల్ల మంచి ఫలితాలుంటాయని అంటున్నారు.

మోకాళ్ళ మీద కూర్చుని పాదాల మడమల మీద పిరుదులు ఆనించి కూర్చోవడాన్ని వజ్రాసనం అని అంటారు. ఈ భంగిమలో కూర్చోవడం వల్ల తిన్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. ప్రేగు ఆరోగ్యం బాగుంటుంది. అదే విధంగా మహిళలలో ఋతుచక్రం, మానసిక ఆరోగ్యం సక్రమంగా ఉండటానికి ఈ ఆసనం సహాయపడుతుంది. భోజనం చేసిన తరువాత ఈ ఆసనం ఫాలో అయితే పై ప్రయోజనాలు చేకూరతాయి. కేవలం వజ్రాసనం మాత్రమే కాకుండా వజ్రాసనంలో కూర్చున్నప్పుడు పోషణ ముద్ర వెయడం వల్ల మరిన్ని లాభాలుంటాయి. ఈ ముద్ర వేయడానికి కుడి చేతి బొటనవేలు, చూపుడు వేలు, మధ్యవేలు మూడింటిని కలిపి ఉంచాలి. ఎడమ చేతి బొటన వేలు, మధ్యవేలు, ఉంగరపు వేలు మూడింటిని కలిపి ఉంచాలి. చలికాలంలో ఆహారం చాలా నెమ్మదిగా ఉంటుంది. వజ్రాసనంలో కూర్చుని ఈ ముద్రలు ప్రాక్టీస్ చేస్తే ఆహారం బాగా జీర్ణమవుతుంది. దీన్ని 3 నిమిషాలతో మొదలుపెట్టి 15 నిమిషాల వరకు ఎంతసేపు అయినా వేయవచ్చు.

# చలికాలంలో జ్యూసులు తాగడం మంచిదేనా? ఆయుర్వేదం ఏం చెబుతోందంటే..!

చలికాలంలో కనీసం మంచినీళ్లు కూడా ఎక్కువగా తాగబుద్దేయదు. వెచ్చని వాతావరణంలో ఉండాలని, వెచ్చని ఆహారాలు తీసుకోవాలని కోరుకుంటారు. కానీ ఆరోగ్య స్పృహ ఉన్నవారు మాత్రం సీజన్ తో సంబంధం లేకుండా పచ్చి కూరగాయలు, జ్యూసులు తాగుతారు. ఇది ఆరోగ్యానికి మంచిదేనా అంటే కాదని చెబుతోంది ఆయుర్వేదం. చలికాలంలో జ్యూసులు ఎందుకు తాగకూడదు? ఆరోగ్యం కోసం ఏ జ్యూసులు తాగితే మంచిది? ఆయుర్వేదం ఏం చెబుతోంది? పూర్తిగా తెలుసుకుంటే..

ఆయుర్వేదం ప్రకారం చలికాలంలో జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. జ్యూస్ తాగడం వల్ల అలసట, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. జ్యూసులలో విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉన్నా సరే.. ఏవి పడితే అవి తాగకూడదు. చలికాలానికి మాత్రమే నిర్ధేశించిన జ్యూసులను తీసుకోవడం మంచిది. జ్యూసులలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో చక్కెర నిల్వాలు పేరుకుపోయేలా చేస్తుంది. చాపకింద నీరులా బరువు పెరగడానికి కూడా కారణం అవుతుంది. అందుకే చలికాలంలో ఎక్కువగా జ్యూసులు తాగకూడదు. పైగా ఇవి కూలింగ్ ఎఫెక్ట్ ఇస్తాయి. వీటిని తాగితే దగ్గు, జలుబు, అజీర్ణం, వాంతులు వంటి సమస్యలొస్తాయి. అందుకే చలికాలంలో కింద పేర్కొన్న జ్యూసులు మాత్రమే మితంగా తాగాలి.

ఆరెంజ్ జ్యూస్..

ఆరెంజ్ జ్యూస్ లో విటమిన్–సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చలికాలంలో జలుబు, ఫ్లూ వంటి సమస్యలతో పోరడడానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వాపులు తగ్గించడంలోనూ, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలోనూ సహాయపడతాయి.

క్రాన్బెర్రీ జ్యూస్.

క్రాన్బెర్రీ జ్యూస్ దానిమ్మ జ్యూస్ లా ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఇది జీర్ణక్రియను పెంచుతుంది. కడుపులో మంట తగ్గిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలో టాక్సిన్లు తొలించడంలో సహాయపడుతుంది. ఇన్ఫెక్షన్ ప్రమాదాల నుండి రక్షిస్తుంది.

ఆపిల్, బీట్ రూట్, క్యారెట్ జ్యూస్ (ఎబిసి)

ఆపిల్, బీట్ రూట్, క్యారెట్ మూడు కలిపి జ్యూస్ చేసుకుని తాగితే ఆరోగ్యానికి బోలెడు ప్రయోజనాలు ఉంటాయి. ఈ జ్యూస్ లో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఐరన్, మెగ్నీషఇయం, పొటాషియం, ఫోలెట్ వంటి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి.



తెలంగాణ రాకముందు 2014 ఎట్లుండె తెలంగాణ





తెలంగాణ వచ్చిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వంలో



ప్రజలకు మెరుగైనా వైద్య సేవలు అందించేందుకు కేసీఆర్ కృషికి ఇలాంటివెన్నో సాక్ష్యాలు








# తెలంగాణలో వైద్య విప్లవానికి ఆధ్యుడు కేసీఆర్

## పాలకులలో చరకుడు, శుశృతుడు కేసీఆర్











చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావు
9063524136, 9908658888



•పదేళ్ల కేసీఆర్ పాలనలో కనిపిస్తున్న ఆసుపత్రులు మన కళ్ళ ముందు లేవా?

| 2014 | | 2023 |
|---|---|---|
| 925 | తలసరి ఆరోగ్య బడ్జెట్(రూ) | 3,532 |
| 17,000 | ఆసుపత్రి పడకలు | 34,000 |
| 1,400 | ఆక్సిజన్ పడకలు | 34,000 |
| 20 | వైద్య కళాశాలలు | 56 |
| 74 | నర్సింగ్ కళాశాలలు | 106 |
| 5 | ప్రభుత్వ వైద్య కళాశాలలు | 26 |
| 5 | ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు | 23 |
| 2,850 | ఎంబీబీఎస్ సీట్లు | 8,515 |
| 1,183 | పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు | 2,890 |
| 79 | సూపర్ స్పెషాలిటీ సీట్లు | 206 |
| 850 | ప్రభుత్వ ఎంబీబీఎస్ సీట్లు | 3,690 |
| 515 | ప్రభుత్వ పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు | 1,310 |
| 72 | ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ సీట్లు | 179 |





•ఈ ఐదు "టిమ్స్" ఆసుపత్రులు "కేసీఆర్" హయాంలోనే పురుడు పోసుకొని 90 శాతం పూర్తి అయినవి కాదా!

•రంగులేసి గొప్పలు చెప్పుకుంటే సరిపోతుందా?

•ప్రభుత్వ పరంగా వైద్యం, మానవత్వ పరంగా "బీఆర్ఎస్" నాయకుల్లా ప్రజల ఆకలి తీర్చిన కాంగ్రెస్ నాయకులున్నారా?

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చెయ్యండి


హైదరాబాద్, నేటిధాత్రి:


ఆరు అబద్దాలు నూరైనా,నూరు అబద్దాలు ఆరైనా నిజం ముందు నిలచేవి కాదు. గెలిచేవి కాదు. నిజాలుగా నిరూపనయ్యేవే కాదు. కాకపోతే జనం నమ్మినప్పుడు అబద్దాలు రాజ్యమేలుతాయి. ప్రజలు నిజం తెలుసుకున్న నాడు ఆ ప్రభుత్వాలు కుప్ప కూలుతాయి. ప్రజల నమ్మకాలతో ఎవరూ ఎల్ల కాలం ఆటలాడుకోలేరు. నిజాన్ని దాచి అబద్దాలను నిజం చేయలేరు. అందుకే నిజాన్ని ఎంత పాతి పెట్టాలన్నా సరే, అబద్దాలను ఓడిస్తూ నిజమే విజయం సాధిస్తుంది. ప్రజల నమ్మకాలను నిలబెడుతుంది. ఇప్పుడు అలాంటి సందర్భం తెలంగాణ ప్రజలకు కళ్ల ముందు వుంది. ఉద్యమ తరం ఆ సందర్భాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం వుంది. ఉమ్మడి రాష్ట్రంలో కళ్ల నుంచి చూసి కష్టాలు అనుభవించిన వాళ్లు కూడా నిజాలను సమాది చేయడం అంటే వాళ్లను వాళ్లు ఆత్మను సమాది చేసుకోవడమే అవుతుంది. తెలంగాణలో ఈ రోజు ప్రజలకు మెరుగైన, మేలైన, నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వచ్చిందంటే కారణం కేవలం కేసీఆర్ మాత్రమే.

దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత అప్పటి పాలకులు పంచ వర్ష ప్రణాళికలతో దేశాన్ని గాడిలో పెట్టాలనుకున్నారు. అలాగే 60 ఏళ్ల ఉమ్మడి పాలనలో కునారిల్లిపోయిన తెలంగాణను బాగు చేసుకునేందుకు అలాంటి ఏక వర్ష ప్రణాళికలను రూపకల్పన చేసిన పాలకుడు కేసిఆర్. అరవై ఏళ్ల గోసను పదేళ్లతో తీర్చడం అంటే సామాన్యమైన విషయం కాదు. అందుకు ఆ పాలకుడికి పట్టుదల, చిత్తశుద్ది వుండాలి. లక్ష్య సిద్దికోసం తపన వుండాలి. అవన్నీ కేసిఆర్‌లో వున్నాయి. అందుకే తెలంగాణలో పదేళ్ల కాలంలో ఒక్కొక్కటీ పూర్తి చేసుకుంటూ వచ్చారు. అందులో వైద్య విదానంలో కేసిఆర్ తెచ్చిన విప్లవాత్మకమైన మార్పులే అందుకు సంకేతం. ఉమ్మడి రాష్ట్రంలో పల్లెల్లో వైద్యం లేదు. కనీసం మండ స్ధాయిలో కూడా వైద్యం అందించిన ధాఖాలాలు లేవు. కేవలం కొన్ని నియోజకవర్గాలలో ముప్పై పడకల ఆసుపత్రులు వుండడమే గొప్ప. అది కూడా వేళ్ల మీద లెక్కబెట్టేన్ని నియోజకవర్గాలలో మాత్రమే ప్రభుత్వ ఆసుపత్రులుండేవి. అవి కూడా పేరుకు మాత్రమే ఆసుపత్రులు. చిన్న చిన్న అనారోగ్య సమస్యలకు తప్ప, పెద్ద పెద్ద సమస్యలకు వైద్యం అందించే దిక్కులేదు. అంతే కాదు వరంగల్ లాంటి నగరం నుంచి కూడా ప్రతి సమస్యకు వైద్యులు హైదరాబాద్‌కు పంపించి చేతులు దులుపుకున్నారు. కాని తెలంగాణ వచ్చిన తర్వాత కేసిఆర్ వైద్య విదానంలో విప్లవంతెచ్చారు. ప్రతి నియోక వర్గంలోనూ వంద పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేశారు. భూపాల పల్లి లాంటి వంద పడకల ఆసుపత్రిలో కూడా మోకాలి శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేసే స్ధాయికి తెలంగాణ వైద్యాన్ని తెచ్చిన పాలకుడు కేసిఆర్. కరోనా వంటి ఉపద్రవం రాకముందే కేసిఆర్ తెలంగాణలో వైద్యరంగాన్ని గాడిలో పెట్టారు. కరోనా కాలం తర్వాత తెలంగాణలో ఆసుపత్రులను శరవేగంగా ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేశారు. ఒకప్పుడు తెలంగాణలో కేవలం మూడు మెడికల్ కాలేజీలు మాత్రమే వుండేవి. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి పాలకులు నిర్మాణం చేసిన ఏకైక ఆసుపత్రి గాందీ ఆసుపత్రి. గాందీ ఆసుపత్రి నిజాం కాలంలో నిర్మాణం జరిగింది. వంద సంవత్సరాలకు పైగా వైద్యం అందిస్తోంది. అయితే దాని సామర్ధ్యం పెంచుతూ ఉమ్మడి రాష్ట్రంలో ముషీరాబాద్ జైలును చర్లపల్లికి తరలించిన తర్వాత ఆ స్ధలంలో గాందీ ఆసుపత్రిక పక్కనే గాందీ మెడికల్ కాలేజీ నిర్మాణం చేసి గొప్పలు చెప్పుకున్నారు. అంతే కాని తెలంగాణలో ఎప్పటినుంచో వున్న మూడు మెడికల్ కాలేజీలు తప్ప ఒక్కటంటే ఒక్కటి కూడా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేయలేదు. తెలంగాణ తెచ్చిన కేసిఆర్, తెలంగాణలో జిల్లాల సంఖ్యను పెంచి ముప్పై మూడు జిల్లాల్లో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు. అలా వైద్య విద్యను అందుబాటులోకి తేవడమే కాకుండా, మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణలో ప్రైవేటు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 64కు పెంచారు. హైదరాబాద్ చుట్టూ పదుల సంఖ్యలో ప్రైవేటు మెడికల్ కాలేజీలు వచ్చాయి. ప్రైవేటు యూనివర్సిటీలు వచ్చాయి. అలా మెడికల్ కాలేజీలలో పేదలకు ఉచిత వైద్యం అందుతోంది. అవి కాకుండా పేదలకు అన్నిరకాల వైద్య సదుపాయాల కల్పన కోసం నగరం నాలుగు వైపులా నాలుగు తెలంగాణ మెడికల్ సైన్సెస్ (టిమ్స్ )పేరిట ఏర్పాటు చేశారు. ఏక కాలంలో సమారు 9వేల కోట్లు కేటాయించి నగరం నాలుగు దిక్కుల నాలుగు, వరంగల్‌లో ఒకటి నిర్మాణం మొదలు పెట్టారు. అవి కేసిఆర్ హాయాలోనే 85శాతం నుంచి 90శాతం పనులు పూర్తయ్యాయి. ప్రజా ప్రభుత్వం అదికారంలోకి వచ్చి ఆరు నెలల్లో పూర్తిచేసి, ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తేవాల్సివుండే. కాని రెండున్న సంవత్సరాల తర్వాత అందులో ఒక్క సనత్ నగర్ టిమ్స్‌ను పూర్తిచేసి నిర్మాణం పేదలకు వైద్యం అందుబాటులోకి తెచ్చినట్లు ప్రభుత్వ ప్రకటించుకున్నది. అయితే సనత్ నగర్ ఆసుపత్రి నిర్మాణం ఎలాంటి చిక్కులు లేకపోవడంతో ఆసుపత్రి వడి వడిగా నిర్మాణం సాగింది. అదే కొత్త పేట, అల్వాల్‌లలో ఆసుపత్రుల నిర్మాణానికి స్ధల సమస్యలతో కాలయాపన జరిగింది. వరంగల్‌లో కూడా ఆసుపత్రి నిర్మాణం కేసిఆర్ హయాంలోనే దాదాపు పూర్తయింది. ఇక రంగులు వేసి, పరికరాలు సిద్దంచేస్తే వైద్యం అందుబాటులోకి వచ్చేది. అయినా దానిని ఇంకా పూర్తిచేయలేదు. తెలంగాణలో ముప్పై మూడు ప్రభుత్వ వైద్య కళాశాలతోపాటు, నగరాల్లో వేల సంఖ్యలో బస్తీ దవఖానాలు ఏర్పాటు చేశారు. ప్రతి మండల కేంద్రంలో ముప్పై పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేశారు. మేజర్ గ్రామ పంచాయతీలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇలా తెలంగాణలో వైద్య విప్లవం తీసుకొచ్చిరు. ఆరోగ్య తెలంగాణను నిర్మాణం చేశారు. ఇక అన్నికంటే ముఖ్యమైనది కరోనా కాలంలో తెలంగాణను కంటికి రెప్పలా కాపాడుకున్న పాలకుడు కేసిఆర్. అనుకోకుండా వచ్చిన ఉపద్రవం నుంచి కూడా తెలంగాణను కేసిఆర్ రక్షించారు. ఆ సమయంలో మరే ఇతర పార్టీల పాలకులు వుంటే తెలంగాణలో మరణ మృదంగం కనిపించేది. ఆగమేఘాల మీద గచ్చిబౌలిలోని స్టేడియంలో వున్న భవనాన్ని టిమ్స్‌గా తీర్చిదిద్ది కరోనా వైద్యం అందించారు. అలాగే కరోనా వైద్యం కోసం అవసరమైన ఆక్సీజన్ తయారీ యూనిట్లను పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. తాత్కాలిక అవసరాల కోసమే కాకుండా, ధీర్ఘ కాలఅవసరాల కోసం కొన్ని వందల టన్నుల ఆక్సీజన్ నిలువ సామర్ధ్యాలను ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో తెలంగాణలో ఎలాంటి ఉపద్రవం వచ్చినా ఆక్సీజన్ కొరత అనేది లేకుండా చేశారు. దేశమంతా కరోనా సమయంలో ఆక్సీజన్‌కోసం అల్లాడుతుంటే తెలంగాణలో మాత్రం ఆ కొరత రాకుండా చూసుకున్నారు. అందుకే దేశంలోనే అనేక రాష్ట్రాల నుంచి వైద్యం కోసం ప్రజలు తెలంగాణకు వచ్చారు. డిల్లీ నుంచి కూడా వచ్చి తెలంగాణలో ఎంతో మంది వైద్యం చేయించుకున్నారు. ఆ సమయంలో డిల్లీలో కూడా ఆక్సీజన్ సిలిండర్లు దొరక్క ప్రజలు రోడ్ల మీద బారులు తీరిన సందర్భాలున్నాయి. ఆక్సీజన్ అందకు ప్రాణాలు కోల్పోయిన వాళ్లున్నారు. కాని తెలంగాణలో ఆక్సీజన్ అందక మరిణించి కరోనా బాదితులు లేరు. వైద్యానికి కరోనా రోగుల శరీరం సహకరించక చనిపోయిన వాళ్లు వున్నారే గాని, వైద్యం అందక చనిపోయిన వాళ్లు చాలా తక్కువ. కరోనా వైద్యం కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా వరంగల్ లాంటి నగరాల్లో ఎంతో పకడ్బందీగా చేశారు. ప్రజల ప్రాణాలు నిలిపారు. అలా ప్రభుత్వం ప్రజల కోసం శ్రమిస్తుంటే, కరోనా సమయంలో ప్రజల కోసం బిఆర్ఎస్ నాయకులు ఎంతో మంది తమ వంతు కర్తవ్యంగా ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. తమ ప్రాణాలకు తెగించి ప్రజలను కాపాడుకున్నారు. ఇటీవల మరణించిన పెద్ది సుదర్శన్‌రెడ్డి తన నివాసానికి సమీపంలోనే ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేసి ఎంతోమంది ప్రాణాలు కాపాడారు. అంతటి విపత్కర పరిస్ధితుల్లోనూ తన ప్రాణాలను లెక్క చేయకుండా సేవ చేశారు. అలా త్యాగం చేసిన వాళ్లే ఏనాడు ప్రచారం చేసుకోలేదు. కాని కేసిఆర్ కాలంలో పురుడు పోసుకొన్న ఆసుపత్రులు ఇప్పుడు ప్రారంభానికి సిద్దంచేసి అంతా మేమే చేశామని చెప్పుకుంటే జనం నమ్ముతారా? అబద్దాలు నిజమౌతాయా?

















Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999